THE LARGEST CIRCULATED VERNACULAR DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1924 | సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ | Regd No. H 92

గోలకొండ పత్రిక చందాలు
సంవత్సరానికి రు. 27-00
ఆరు నెలలకు 14-00
మూడు నెలలకు 7-00
విదేశాలకు [illegible]
అదిపారం నుండి [illegible]
మూడు నెలలకు [illegible]

అమ్మకమునకు
(1) రెమింగ్టన్ టైపురైటర్ "స్టాండర్డ్" టైప్ మాస్టర్ రైటర్ (ఇంగ్లీషు) హోలెండ్ తయారి.
(2) అలివర్ టైపురైటర్ పోర్టబుల్ టైప్ (కొత్తది)
సంప్రదించండి:
హైదరాబాద్ పేపర్ సిండికేట్
హైదరాబాద్-2 ఫోన్: 42706

సంపుటం: 19 సంచిక: 98 | హైదరాబాదు, సోమవారం 18-4-1966 | 4 పేజీలు 7 పైసలు

ప్రస్తుత చర్యల వల్ల ఈ సారి రాలుబడిలో ఆశాజనక స్థితి

విద్యారంగములో తృతీయప్రణాళిక లక్ష్యాలను మించి ఘన విజయాలు

1965-66 వార్షిక నివేదికలో వెల్లడైనవిశేషాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఒకటి రెండు ఇతర రంగాలతోపాటు విద్యా రంగములో తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను సాధించడమే కాకుండా చేప్పుకోదగినంతగా అధిగమించడం కూడా జరిగిందని ఈ వేళ ఇక్కడ విడుదల అయిన కేంద్రవిద్యా మంత్రిత్వశాఖ వారు 1965-66 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడిఅయింది-

తృతీయ ప్రణాళిక ఆఖరులోగా వివిధ పాఠశాలలలో 1 నుంచి 5 తరగతులలో 152 లక్షల 92 వేల మంది పిల్లలను చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. కాగా ఈతరగతుల్లో ఈ ప్రణాళిక ఆఖరులోగా అదనముగా 165 లక్షల రెండు వేలమంది పిల్లలను చేర్చుకోవడం జరుగుతుందని అంచనాతోంది దీంతో ఈ తరగతులలోచదువుకొంటున్న పిల్లల సంఖ్య 514 లక్షల 62 వేలను చేరుగుతుంది.

మాధ్యమిక పాఠశాలలలో తృతీయ ప్రణాళిక కాలములో మొత్తము 85 లక్షల మందినిచేర్చుకోవాలన్నది లక్ష్యం కాగా ఈ తరగతులలో మరో 48 లక్షల 77 వేల మంది విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందని ఆశిస్తున్నారు. దీంతో మాధ్యమిక పాఠశాలలలో 1965 - 66 సంవత్సరాంతానికి పిల్లల సంఖ్య 110 లక్షల 88 వేలకు పెరుగుతుందని అంచనా. ఇదేవిధంగా సెకండరీ విద్యాదశలో కూడా విద్యార్థుల సంఖ్య కాగా పెరిగింది, రెండవ ప్రణాళిక ఆఖరువాటికి 9, 10, 11 తరగతులలో 80 లక్షల 17 వేలమంది విద్యార్థులు చదువుకొంటున్నారు. తృతీయ ప్రణాళిక ఆఖరువాటికి వీరి సంఖ్య 58 లక్షల 76 వేలకు పెరుగుతుందని అంచనా. విశ్వవిద్యాలయాలలో చదువుకొనే విద్యార్థుల సంఖ్య తృతీయ ప్రణాళిక ఆఖరుకు 7 లక్షల 82 వేల నుంచి దాదాపు 12 లక్షలకు పెరుగుతుందని అంచనా.

చతుర్థ ప్రణాళికలో విద్యారంగం నిమిత్తం మొత్తం 1,280 కోట్లుకేటాయించారు. ఇందులో ప్రాథమిక పాఠశాలా విద్యావ్యాప్తికి రూ॥ 398 50 కోట్లు సెకండరీ పాఠశాలా విద్యావ్యాప్తికి రూ॥ 279 17 కోట్లు, విశ్వవిద్యాలయ విద్యావ్యాప్తికి రూ॥ 182 45కోట్లు, స్కాలర్‌షిప్పుల కోసం రూ॥ 56కోట్లు, సాంఘిక విద్యారంగానికి రూ॥ 71 కోట్లు; సాంకేతిక విద్యారంగానికి రూ॥ 2[illegible] 70 కోట్లు సాంస్కృతిక కార్యక్రమాలకు రూ॥ 16.18 కోట్లు, ఇతర కార్యక్రమాలకు రూ॥ 55 కోట్లు ప్రతిపాదించడము జరిగింది. చతుర్థ ప్రణాళికలో ప్రాథమిక, మాధ్యమిక సెకండరీ పాఠశాలలలో పూర్వంకంటె ఇంకాఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకోవాలని అవకాశం కల్పించారు కాలికల విద్యావ్యాప్తికి మరింత ప్రోత్సాహము కల్పించారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సాంకేతిక విద్యా వ్యాప్తి అతీతముగా జరిగింది. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో సాంకేతిక విద్యావ్యాప్తికి రూ॥ 20 2 కోట్లు మాత్రమే ఖర్చు కాగా ద్వితీయ ప్రణాళికలో ఈ కర్చు రూ॥ 40 కోట్లకు పెరిగింది. తృతీయ ప్రణాళికలో సాంకేతిక విద్యావ్యాప్తికి రూ॥ 142 కోట్లు వ్యయమైంది 1965-66 లో సాంకేతిక శాలలలో

ఏలూరు తాలూకాలో 50 వడ్ల మరలు మూసివేత

లెవీపద్ధతికి నిరసనగా

ఏలూరు, ఏప్రిల్ 17

సొంత వాడకము కోసము వడ్లు మరపట్టించుకొనే వారికి అద్దె పద్ధతిపై పరిచేసే దాదాపు 50 చిన్న తరహా వడ్లమరలు ఏలూరు తాలూకాలో మూసివేయబడ్డాయి. అధికారులు అనుసరిస్తున్న లెవీ నిబంధనలపట్ల నిరసనగా వీటిని ఏప్రిల్ 8 నుండి మూసివేశారు.

వడ్లు మరపట్టించడానికి తెచ్చిన వారినుండి మూడు వంతుల బస్తాను లెవీకింద మిల్లు యజమానులు పట్టుకోవాలి పైగా మిగిలిన వాళ్లోవంతు బస్తా బియ్యమైనా అధికారుల అనుమతి లేనిదే రైతుకు ఇవ్వడానికి వీలు లేదు.

కనిబంధనలవల్ల రైతులు వడ్లు మరపట్టించడానికి మిల్లులకు తీసుకు రావడము మానివేశారనీ మిల్లులకు పనిలేక మూత వేయాల్సి వస్తున్నదనీ తెలుపబడుతున్నది.

ఈ నెలలో 10 మిలియన్ టన్నుల అమెరికన్ గోధుమ

బొంబాయి, ఏప్రిల్ 17

అమెరికానుండి భారతదేశానికి 10 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పంపబడగలవని ఇదే వద్దకిని ప్రతినెలా ఆహారధాన్యాలసరఫరా జరుగుతుందనీ శుక్రవారంనాడు వాషింగ్‌టన్‌లో అమెరికా వ్యవసాయశాఖమంత్రి అవరిల్ ఫ్రీమన్ ప్రకటించినట్లు నేడు వెలువడింది.

లాటిన్ అమెరికా దేశాలలో వ్యవసాయ పరిస్థితిని గురించి చర్చించడానికి బయలుదేరి వెళ్ళముందు అవరిల్ ఫ్రీమన్ విలేఖరులగోష్ఠిలో ఈ విషయం వెల్లడించాడు-

అమెరికాలో కావలసినన్నిగోధుమ ధాన్యం నిలువలున్నాయిగానిమిగులు ధాన్యం అంత ఎక్కువగా లేదనీ అమెరికాలోకూడా కొన్ని ఇబ్బందులు ఉండవచ్చునుగాని ఇండియాకు పంపే ధాన్యరవాణాలో లోపంలేదని ఇండియాలో ఆహారంకొరతను ఎదుర్కొనడానికి పూర్తిగా కృతనిశ్చయంతో అమెరికా పనిచేస్తున్నదనీ అవరిల్ ఫ్రీమన్ స్పష్టంచేశాడు-

భారతదేశంలోవర్షాకాలం ప్రారంభమైనంతమాత్రాన ఇండియాకు ధాన్యం సప్లయి మందగించలేదనీ ఈ సప్లయిలను గురించి గడచిన డిసెంబరులోనే ఒప్పందాలు కుదిరాయనీ అవరిల్ ఫ్రీమన్ తెలిపాడు-

×

అస్సాం మెయిలు ప్రమాదములో 29 మందికి గాయాలు

జల్‌పాయ్‌గురి, ఏప్రిల్ 17

ఈశాన్య సరిహద్దు రైల్వేయి జామాతగురి-నముక్రల స్టేషన్‌ల మధ్య నేటి ఉదయం 8 అప్ అస్సాం మెయిలు ప్రమాదానికిగురై 29మంది ప్రయాణికులు గాయపడినారు. గాయపడినవారిలో ఐదుగురు అలిపుర్ దేర్ రైల్వే ఆస్పత్రిలో చికిత్స మిత్తము చేర్చబడినారు.

పొగాకు, తాంబూలం కాన్సర్‌కి కారణమా?

అమెరికా సహాయంతో గ్రామాలలో పరిశోధన

బొంబాయి, ఏప్రిల్ 17

పొగాకు, తాంబూలం సేవించడం వల్ల పుట్టకురుపు వస్తుందా? ఈ విషయము గట్టు తేల్చుటానికి దేశంలో నాలుగు గ్రామీణ ప్రాంతాలలో బొంబాయిలోని టాటా ఫండమెంటల్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాలాలు దంత పరిశోధన విభాగంవారు పరిశీలనలు జరిపిస్తారు. ఈపరిశోధన కృషిని అమెరికా జాతీయ ప్రజారోగ్య సంస్థవారు 14,90 873 రూపాయలు విరాళంగా ఇస్తున్నారు.

ఈ విరాళం కాలూకు మొదటి కిస్తా గా 5 85,92 రూపాయలకు ఒక చెక్కును సోమవారంనాడు బొంబాయిలోని అమెరికన్ కాన్సల్ జనరల్ మిల్టన్ సి. రూయింగల్ టాటా పరిశోధనసంస్థ డైరెక్టరు, డాక్టర్ ఎం. జి. కె. మీనన్‌కి అందజేశారు. ఈ పథకానికి ముఖ్య పరిశోధకులు, డాక్టర్ ఫాలి ఎన్. మెహతాకూడా అమెరికా కాన్సల్ జనరల్ కార్యాలయంలో ఈచెక్కు సమర్పణ ఉత్సవానికి హాజరైనారు.

గ్రామీణ వాతావరణంలో పుట్టకురుపు (కాన్సర్) ఏయే రూపాలలో వచ్చేది, చుట్టకాల్చుటం, పొగాకు నమలటంవల్ల ఈవ్యాధి వస్తుందేమో పరిశీలిస్తారు. వడా పిటివల్ల పుట్టకురుపు వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నదేమో, వస్తే ఏరూపాలలో వస్తుందో కూడా వీరు పరిశీలిస్తారు.

పొగాకును వక్కలు ఉపయోగించే పద్ధతిని, ఆయా వ్యక్తుల శరీరంలో వ్యాధిఎక్కువ ఉన్నదీ చూచి ఈరెండింటికీ సంబంధం ఉన్నదేమో పరిశీలిస్తారు.

ఇండియాలో పుట్టకురుపు చికిత్సకు అస్పత్రులకు వచ్చేవారిలో ఎక్కువమందికి ఈవ్యాధి పోటిలో వస్తున్నట్టు గమనించారు. ఇది దేశంలో పెద్ద ప్రజారోగ్య సమస్యగా ఉన్నది.

దేశంలో సాధారణంగా 50 ఏళ్ళు దాటినవారికి ఈ జబ్బు వస్తున్నట్టు కూడా గమనించారు. తాంబూల సేవనంవల్లకూడా పుట్టకురుపు వస్తుందా? ఈపరిశోధన కృషిలో ముఖ్యంగా పరిశీలించేవాటిలో ఇదొకటి

వచ్చే యేడు కొంత ధరల తగ్గుదల

కేంద్రార్థిక మంత్రి ఆశాభావం: ఏమయినా అధికోత్పత్తితప్ప ఇందుకుఅడ్డదారిలేదనివివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రస్తుతం ప్రభుత్వం గయికొంటున్న వివిధ చర్యల ఫలితంగా ఆహార ధాన్యాల ధరలు కిందటేడు మే, జూన్ నాసాలనాటి స్థాయికి దిగగలవని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, అంచేశారని యీ ధరలు 1989 వాటి స్థాయిలో 1959 నాటి స్థాయిలో దిగడం అనుభవమని కూడా ఆయన స్పష్టంచేశారు.

పెట్రోలియం ఇతోధికంగా సప్లయి చేసినందున వేద్యసౌకర్యాలు ఇబ్బడి చేసినందున వచ్చేయేడు పంటలు బాగుండవచ్చునని కేంద్రార్థిక మంత్రి భావించారు, పి. ఎల్. 480 ప్రకారం లభించే దిగుమతులవల్ల కూడా వచ్చేయేడు కొత్తపంట మార్కెటులోకి వచ్చినప్పుడు ధరలు తగ్గవచ్చునని అన్నారు.

ఈ సాయంత్రం శ్రీ టి. టి. కృష్ణమాచారి విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ధరల సమస్యకు తుదిపరిష్కారం అధికోత్పత్తి మాత్రమేనన్నారు. ఏదో తంత్రంచేసి ధరలు తగ్గించడంగాని శాసనాలు చేసి ధరల్ని తగ్గించడము గాని ఆ సాధ్యమేనని కేంద్రార్థికమంత్రి పేర్కొన్నారు. అయితే ధరల తగ్గుదలకు ఎవరు ఎట్టి సూచనలు చేసినా ప్రభుత్వము పరిశీలించ గలదన్నారు. ధరలసమస్యను ఎదుర్కొనానికి దేశంలో పలువురు నిపుణుల నుండి సూచనల్ని ప్రభుత్వం గయికొంటున్నది. అయినా ఈ సమస్యకు అడ్డదారి అంటూ లేదనివిస్తున్నదని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు. ఒకేఒక పరిస్థితి ఉంది- అధికోత్పత్తి సాధించడమే ఆ పద్ధతి అని ఆయన అన్నారు- వ్యవసాయ వస్తువుల ధరల ప్రభావం ఇతర వస్తువుల ధరలమీద కూడా పడుతున్నదని శ్రీ టి. టి. కృష్ణమాచారి పేర్కొన్నారు.

—

చత్తారీ నవాబుకు స్కాటు ఖహుమతి పతకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

స్కాటుఉద్యమంలో గణనీయమైన సేవచేసినందుకు తొలి వర్యాయంగా జవహర్‌లాల్ నెహ్రూపతకాన్ని చత్తారీ నవాబు నేడు పొందారు.

అలిండియా బాయ్ స్కౌట్ల సంస్థ పోషకులు ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ ఈఖహుమతి నేడు సత్కరించారు.

1964లో ఈస్కాటుఉద్యమ ఖహుమతి పర్వాటువచేశారు. చత్తారీనవాబు జబ్బుతో ఉన్నందున ఖహుమతి స్వీకరించడానికి హాజరు కారేదు.

—

సిలోన్‌లో బౌద్ధ భిక్షువు అరెస్టు

కొలంబో, ఏప్రిల్ 17

ప్రస్తుత సింహళ ప్రభుత్వానికి వరుద్ధముగా కుట్రపన్నాడనే నేరంపై గత రాత్రి ఇక్కడ బౌద్ధభిక్షువు జ్ఞానసీహతేరోను అరెస్టు చేశారు. ఈయన శ్రీలంకా ఫ్రీడంపార్టీకి చెందిన శ్రీమతి సిరిమావో బండార్‌నాయకేను బలపరుస్తున్న బౌద్ధభిక్షువు.

ఈయనతో పాటు ఒక లెఫ్టినెంట్ మరిముగ్గురు సైనికులు, మరో ఇద్దరు సివిలియన్‌లనుకూడా అరెస్టు చేశారు.

8మందికోసం నిర్బంధఉత్తరాలు జారీచేయబడిన తర్వాత ఒక సైనిక కాన్స్పైస్ అరెస్టు కావలసివుంది.

నిజామాబాదులో ఎన్.జి.ఓల భవనం

కలెక్టరు శంకుస్థాపన

నిజామాబాదు, ఏప్రిల్ 17

కలెక్టరాఫీసుకు ఎన్.జి.ఓల భవనానికి ఏప్రిల్ 16న నిజామాబాదు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ శంకుస్థాపన చేశారు ఈ ఎన్.జి.ఓల భవనం 60 వేల ఖర్చుతో నిర్మిస్తారు.

ఎన్.జి.ఓల భవనం ఉద్యోగుల మనోల్లాసానికి దోహదంగా రూపొందాలని శంకుస్థాపన సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఎన్.జి.ఓలనీ గెజిటెడ్ ఉద్యోగులనీవ్యత్యాసాలు నిత్యజీవితంలో తొలగాలని కూడా ఆయన ఆశించారు ఎన్.జి.ఓ భవనానికి శ్రీ వీరరాఘవన్ స్వయంగా రు 100 విరాళం ప్రకటించారు.

నిజామాబాదు ఎన్.జి.ఓల సంఘం కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ నివేదిక సమర్పిస్తూ తాముభవన నిర్మాణానికై 81 వేల వసూలు చేశామనీ గెజిటెడ్ ఆఫీసర్లు ఒక నెల కరువుభత్యమైనా విరాళం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

రష్యా కమ్యూనిస్టుపార్టి మేదినోత్సవ నినాదాలు

చయినా, అల్బేనియాలకు కడుటస్థానాలు

మాస్కో, ఏప్రిల్ 17

మరో ప్రపంచయుద్ధం సంభవించకుండా నిరోధించేందుకు అమెరికా, రష్యాలుకుట్ర విస్తృతసహకారం అవసరమని చేసు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కోరింది-

మేదినోత్సవం నిమిత్తం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ నేడు విడుదలచేసిన 111 నినాదాలలో ఇదొకటి- ఆయుధాలాదాలద్వారా అభివృద్ధిపరిచిన తొలి జాపిటలిస్టుదేశం ఫ్రాన్స్, ఆస్ట్రేలియా అభివృద్ధిపొందిన దేశాలు బ్రిటన్, అమెరికాలు- సాధారణంగా

షేరావద్ద పోలీసు కాల్పుల్లో 7 గురికి గాయాలు

అహ్మదాబాద్, ఏప్రిల్ 17

గోధ్రాకు 14 మైళ్ళ దూరానగల షేరాఅను గ్రామంవద్ద ఉద్రిక్త జన సమూహంమీద పోలీసులు ఈ సాయంత్రము కాల్పులు జరుపగా 7 గురు గాయపడినట్లు తెలుస్తున్నది.

కాచాలు, ఈ కాలు మున్నగు వాటిని ధరించి జనం కొందరు షేరా గ్రామంమీద దాడి జరుపడానికి ప్రయత్నించారు పోలీసులు వెళ్ళి పరిస్థితిని అదుపులోనికి తేవడానికి కాల్పులుజరుపాల్సివచ్చింది. జనం రాళ్లు రువ్వినందున 23 మంది పోలీసులకు కూడా గాయాలు తగిలాయి వారిలో ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు కూడా ఉన్నారు.

--

రష్యా కమ్యూనిస్టుపార్టి మేదినోత్సవ నినాదాలు

చయినా, అల్బేనియాలకు కడుటస్థానాలు

మాస్కో, ఏప్రిల్ 17

మరో ప్రపంచయుద్ధం సంభవించకుండా నిరోధించేందుకు అమెరికా, రష్యాలుకుట్ర విస్తృతసహకారం అవసరమని చేసు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కోరింది-

మేదినోత్సవం నిమిత్తం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ నేడు విడుదలచేసిన 111 నినాదాలలో ఇదొకటి- ఆయుధాలాదాలద్వారా అభివృద్ధిపరిచిన తొలి జాపిటలిస్టుదేశం ఫ్రాన్స్, ఆస్ట్రేలియా అభివృద్ధిపొందిన దేశాలు బ్రిటన్, అమెరికాలు- సాధారణంగా

చిన్న పత్రికలకు కేంద్ర-రాష్ట్రప్రభుత్వాల సహాయం

లభించగలదని వార్తాపత్రికల సంపాదకులసభలో శ్రీ రాజబహదూర్ హామీ

పట్నా, ఏప్రిల్ 17

దేశములోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికలకు కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వాలు సాధ్యమైనంత వరకు సహాయం చేయగలవని నేడిక్కడ కేంద్ర సమాచారము బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి శ్రీ రాజబహదూర్ హామీ ఇచ్చారు.

అర్థికముగా పటిష్టములాలేని పత్రికలకు అవసరమైన సహాయము అందవలసిన ఆంశము ప్రధానమైనదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇక్కడ జరుగుతున్న 18వ అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల సభలో శ్రీ రాజబహదూర్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. చిన్న పత్రికలపై దివాకర్ కమిటీ నివేదికను ప్రభుత్వము పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించారు.

గత సంవత్సరాలకంటే పత్రికలకు అభినందనలుపొందే తొలిదేశంగా చాలా ఈసారి చైనాకు బదో స్థానం ఇవ్వబడింది- చైనా తర్వాత అభినందనలు దక్కినదేశం అల్బేనియా- ఈసారి అల్బేనియాకు 12వస్థానం లభించింది- మునుపు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లకు కలిపి ఒకే నిబాదం ఉండేది- ఇప్పుడు అవి మూడు నిబాదాలుగా విడదీయబడ్డాయి-

ఈయేడు మూడ్ విధాన పరంగా అధికముగా ఉండగలదని, ఎన్నికల ఫలితాలు ప్రభుత్వాలు ఏర్పడడానికి అవసరమైనంత మెజారిటీ ఇవ్వగలదని శ్రీ రాజబహదూర్ చెప్పారు.

అత్యవసర పరిస్థితిలో వార్తాపత్రికల సహకారానికి, వాటి ఉత్పత్తి కృషికి శ్రీ రాజబహదూర్ తోడ్పడ్డ అర్థించారు-

అగ్రశ్రేణి పాఠకులకు వెళ్ళి మన పత్రికల విలేఖరులు ధైర్య-సాహసాలతో వార్తలు సంపాదించినందుకు ఆయన విలేఖరులనుగూర్చి అభినందించారు-

శ్రీ డి. పి. మిశ్రా ప్రసంగం

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఈసభకు ప్రసంగము చేస్తూ వర్మాన సదీర్ఘాయ ప్రాజెక్టుకు త్వరలోనే ఒక పరిష్కారాన్ని వెతకగలమని హామీ ఇచ్చారు. యీ ప్రాజెక్టు మధ్యప్రదేశ్‌కు మహారాష్ట్ర, గుజరాత్‌లకు ప్రయోజనకారి కాగలదని ఆయన చెప్పారు.

శ్రీమిశ్రా ఇటీవల జరిగిన బస్తర్ అల్లరులను ప్రస్తావిస్తూ బస్తర్‌లో ఒక ఆదిమ కమ్యూనిజమ్ మారిపోవస్థ ఉండేదని అన్నారు.

ఈసభకు రాష్ట్రపతి డా॥ యస్. రాధాకృష్ణన్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సందేశాలు పంపించారు.

....

ఢిల్లీ బంద్ సందర్భంగా ఇప్పటికి 395 అరెస్టులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఏప్రిల్ 19న జరిగే ఢిల్లీబంద్ ఉద్యమం దృష్ట్యా ఢిల్లీ పోలీసులు నిన్న, నేడు అరెస్టులు సాగించి ఇప్పటికి 395 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు

రాజకీయపక్షాలు, వ్యాపారసంస్థలు ఫెడ్‌యూనియన్‌లు కలిసి పిలుపునిచ్చిన ఢిల్లీబంద్ ఉద్యమం ఉపసంహరించుకోకపోతే రేపు ఉదయం ఇంకా పలువురు అరెస్టు చేయబడగలరని భావించబడుతున్నది.

ఢిల్లీలో ఇప్పటినుండి 144వ సెక్షన్ అమలు జరుపబడుతున్నది. శాంతిభద్రతల పరిపోషణ నిమిత్తం ఈ అరెస్టులు ఉద్దేశించబడ్డాయి. ఢిల్లీబంద్ ఉద్యమం సాగుతే తీసుకోవలసిన జాగ్రత్త చర్యలన్నింటినీ పోలీసులు తీసుకున్నారు.

వేలు విలువచేసే 178 క్వింటళ్ళ బియ్యాన్ని రవాణాగా చేరవేస్తున్న 11బండ్లను ఏప్రిల్ 12న నిజామాబాద్ జిల్లా సప్లయి ఆఫీసర్ పట్టుకున్నారు.

11 మంది బండి వారు 8 మంది రవాణా వ్యాపారస్థులు అరెస్టు చేయబడ్డారు.

పోతంగల్ వద్ద కూడా బియ్యం పట్టుబడి

నిజామాబాదు జిల్లా పోతంగల్ గ్రామంవద్ద 8 వేలు విలువచేసే 128 బస్తాల బియ్యం లోధన్ డిప్యూటీ కలెక్టర్ పట్టుకున్నారు. మరో 8 బండ్లలో బియ్యం రవాణాగా పట్టుకున్నారు. లోధన్ డిప్యూటీ కలెక్టరు వట్టుకున్నారు. వీటి మైసూరుకు రవాణాగా చేరవేస్తున్నారట.

1970 నాటికి పెట్రోలియం పదార్థాల్లో స్వయంసమృద్ధత

చండీగడ్, ఏప్రిల్ 17

1970 నాటికి కరవాయి లు, కొలిమి మూలిక విషయములో తప్ప మిగిలిన అన్ని పెట్రోలియము పదార్థాల విషయములోనూ భారత దేశం స్వయము సమృద్ధము కాగలదని కేంద్ర పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి ఇక్బాల్ సింగ్ నేడిక్కడ తెలియ చేశారు.

పంజాబ్, కాశ్మీర్, హిమాచల ప్రదేశ్ రాష్ట్రాల పెట్రోలియం వ్యాపారస్థుల మూడవ వార్షిక సమావేశములో ప్రసంగిస్తూ ఇక్బాల్ సింగ్ కూడాయిల్ నిల్వల కోసము ప్రభుత్వము మునుపట్లో చేసిన ప్రయత్నాలు కొంత ఫలించాయన్నారు. ఈ మూడు నిల్వలనుండి వాల్గో పరిణామ కాంశాకి ఉత్పత్తి కాగల కూడాయిలు ఏటా 10 మిలియన్ టన్నుల వరకూ ఉండగలదని ఆయన అన్నారు

దేశములో మూడెళ్ళ కర్మాగారాల ఉత్పత్తి శక్తి అధికముచేసే కృషి సాగుతున్నదనీ బరౌనీ, గోయలీ, కొచ్చిన్ మూడెళ్ళ కర్మాగారాల్లో ఈయేడాది మరో 4.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి శక్తి హెచ్చించబడగలదనీ ఆయన అన్నారు.

వాయవ్య ప్రాంతములో 80కోట్ల ఖర్చుతో వాల్గో ప్రదేశాలో కాలంలో ఒక మూడెళ్ళ కర్మాగారం ప్రభుత్వ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడుతుందనికూడా ఇక్బాల్ సింగ్ చెప్పారు. ఈమూడెళ్ళ కర్మాగారములో 2.5 మిలియన్ టన్నుల కూడాయిలు ఏటా శుద్ధి చేయబడుతుందట .....

నిజామాబాద్ వద్ద 178 క్వింటళ్ల బియ్యం పట్టుబడి

నిజామాబాద్, ఏప్రిల్ 17

మహారాష్ట్ర భూభాగంలోకి రు 8

వివాహములకు కొత్త సరుకులు
N.N CLOTH MERCHANT
నలకంఠం నర్సములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్: 41907

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైన మీ కెట్టికారణము వల్ల నైనా స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥ల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యౌవనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సఅరువబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు:
ఉ॥ 9-00 నుండి రా॥ తి 9-00.

మేనేజర్
కుర్షీద్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొకరంజాహిరోడ్,
మోజంజాహిమార్కెట్ వద్ద,
హైదరాబాద్.

రాజదార్ ఖాన్ పేట భారత యువజన సంఘం ఎన్నికలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

రాజదార్ ఖాన్ పేటభారత యువజన సంఘం ఇటీవల ఆదివారం నాడు శ్రీ హరిగోవింద్ సింగ్ గారి అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది వారిని మాతనసంవత్సరం కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ యల్. నారాయణగౌడు; ఉపాధ్యక్షుడు శ్రీ సోముల నరహరిరావు; ప్రధాన కార్యదర్శి శ్రీ హరిగోవిందసింగ్; కార్యదర్శి శ్రీ సోముల శ్రీ హరిరావు; సహాయ కార్యదర్శి శ్రీ వి. వాగేందర్; సమాచార ప్రచార శాఖ కార్యదర్శి శ్రీ ఎం. చంద్రశేఖర్ గౌడు. కోశాధికారి శ్రీ సోముల శ్రీహరిరావు.

కార్యవర్గ సభ్యులు: శ్రీ యుతులు జి, దయానంద్ గౌడు, జి. సుదర్శన్ గౌడు, కె దయానంద్, ఎ. నర్సింగ్ గౌడు, ఎల్. సత్యనారాయణ, డి. గోపాల్, పి సత్యనారాయణ ఎల్. పాండు.

సదాశివపేటలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము

మెదక్, ఏప్రిల్ 17

విద్యా విషయకముగా మనదేశము నందు ఇంకను అన్నివిధాల ఎక్కువ ప్రోత్సాహము కావలయును నియ. పాఠశాలలందు విద్యార్థాయిని పెంపొందించుటకు తగు పరికరములను, ఉపాధ్యాయుల నియామకము జరుపించ బడగలదనియు, పాఠశాలలో మూడవ గ్రేడు నడిపించుటకు అనుమతించగలనని శ్రీ డి. విష్ణువర్ధనరెడ్డి గారు, పటన్‌చెరు పంచాయతీ సమితి అధ్యక్షులు, స్థానిక గాంధీభవనము ఆవరణములో 10.4.66 సాయంత్రం స్థానిక నూతన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ సందర్భమున జరిగిన బహిరంగ సమావేశములో తమ అధ్యక్షోపన్యాస సందర్భమున ప్రకటించారు, విద్యార్థాయిని పెంచుటకై ఉపాధ్యాయులందరు ప్రయత్నించాలని వారు ఉపాధ్యాయులతో విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఎ. వీరప్ప సమితి ఉపాధ్యక్షులు, కె. సదానందరావు ప్రభృతులు ఈసందర్భమున ప్రసంగించారు.

శ్రీ పి. శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల వార్షిక నివేదికలో సాధించిన ప్రగతినివివరించారు.

వెయ్యికి పైగల జన సమూహము విద్యార్థులు ప్రదర్శించిన 'ఆశయము' ఏకాంకికను, తదితర చౌదా ప్రదర్శనములను తిలకించి, వారిని ప్రశంసించారు, శ్రీ కె. రాంచంద్రారెడ్డి బి. డి. ఒగారు విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

ఉదయమున శ్రీ కె. రామచంద్రారెడ్డి, పటంచెరు పంచాయతి సమితి స్పెషల్ గ్రేడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు కార్యక్రమ ధ్వజము నెగురవేసి, విద్యార్థులతో పరిశుభ్రత మంచి డవడి, క్రమశిక్షణ కృషితో విద్యనలవరచుకొన వలసినదిగా ఉద్బోధించారు.

పాఠశాల వస్తుప్రదర్శనశాలను పటంచెరు సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ ప్రకాశరావుగారి కరకమలములతో ప్రారంభించ బడినది.

శ్రీ కొలుకూరు వీరారెడ్డిగారు బ్లాక్ విద్యాస్థాయి కమిటి సభ్యులు మరియు కొలుకూరు గ్రామ పంచాయతీ సర్పంచు కణ్ణి పోటీలను ప్రారంభించిరి. విద్యార్థులకు మిఠాయి కూడ పంచబడినది.

శ్రీ కె. సదానందరావు వందన సమర్పణ కడపరి సామూహిక జాతీయగీతముతో కార్యక్రమము ముగిసినది.

మన నాయకులు-8

శ్రీ పి. వి. నరసింహారావు-(2)

శ్రీ దివాకరుని వెంకట సుబ్బారావు

గత వ్యాసమందు శని, శుక్రుల పరస్పర దశాంతరములందు ప్రాప్తింపనున్న ఫలములందు వివిధాభిప్రాయములు తెలిపి యున్నాను. అందు కాశీదాసు గారిచే చెప్పబడిన భావము ప్రశంసనీయము. ఈ రెండు గ్రహములు పీఠికయందు సమానయోగకారకులై, సమాన బలవంతులైయుండ, అత్యంత పాపఫలములు ప్రాప్తించుననుట నిర్వివాదాంశము. ఇందొకరు బలవంతులై, రెండవవారు దుర్బలులైన బలవంతుడు యోగప్రదుడగుట, దుర్బలుడు యోగభంగ మొనర్చుట సహజము. వారిరువురు బలహీనులై షష్ఠమ వ్యయస్థానములందున్నను, ఆ స్థానములకధిపతులైన, ఆ స్థానాధిపతులతోకూడినను ఫలప్రదులగుదురు. ఇందొకరు శుభస్థానాధిపతియై, రెండవవారు స్థానాధిపతియయ్యేనేని యోగము ప్రాప్తించును, ఇరువురుపాపులైన ప్రబలయోగము నివ్వగలరు.

ఈ హంశముల పురస్కరించుకొని, ఈ జాతకము పరిశీలించిన ప్రస్తుత దశానాథుడగు శుక్రుడు ధన, భాగ్యాధిపతియై, లగ్నాధిపతి కధిమిత్రుడై, యుండుట శుభము. కాని ఈ గ్రహము శత్రుక్షేత్రవర్తియగుట, అష్టమభాగవతుడగుట, వ్యయాధిపతియగు ప్రబల శత్రులైన రవి నక్షత్ర గతుడగుట పాపము. గాన శుక్రుని, ఈజాతకమందు, ఆధిపత్య శుభత్వమును గ్రహింపక, సర్వగ్రహములకు అధిపత్యముకన్న స్థితి ప్రబలమగుటచే తదంశములు గమనించి బలహీనుని గను పూర్ణ పాపిగను గ్రహించవలసియున్నది. రెండవ గ్రహమగు శని పంచమ షష్ఠాధిపత్యములలో ఉత్తరాధిపత్యమగు షష్ఠాధిపత్యపాపి. ఈ సహజ పాపగ్రహము ఆధిపత్యపాపత్వము నొంది వ్యయస్థితినొందుట(దుఃస్థాన స్థితి) పాపము. కాని షష్ఠాధిపతిగా వ్యయస్థితి నొందుటవలన హర్షయోగము ప్రాప్తించినది. ఈ యోగఫలములగు సుఖము, అదృష్టము, శత్రుజయము, సజ్జన సాంగత్యము, ధనాదిభోగములు ఈ జాతకునకు ప్రాప్తింపవలెను ఈ గ్రహము మిత్రనక్షత్రగతుడై తత్కాల స్థితిచేత శుక్రునకు సముడైనందున బలాధిక్యత నొందలేదు. శత్రుక్షేత్ర వర్తియైనందున బలహీనుడైనాడు, ఉభయ కేంద్రాధిపత్యదోషియై వ్యయస్థాన స్థితిచేత యోగప్రదుడు గురుయుతినొంది యోగప్రదుడైనాడు. ఈ హంశముల గమనించి బలహీనులగు శుక్రశనులు క్రమముగా అష్టమ, వ్యయస్థాన గతులగుట, అందు శని షష్ఠాధిపతియగుట, వీరిరువురు పాపులగుట, విశేషించి బలహీనులగుట, ఇందొకరికి పూర్ణశుభుడగు గురుని యుతి, రెండవ వానికి గురుదృష్టి ప్రాప్తించుట గమనించిన ఈ శుక్ర మహర్దశా శన్యంతరము. కాళిదాసు మతము ననుసరించి యోగపదము గావలెను. శాస్త్రమార్గమున గ్రహములబలాబలములనిర్ణయించుటకు షడ్బల సాధనముతప్ప వేరొక మార్గము లేదు. ఈ జాతకమందు ఊహంశము పరిశీలించుట అత్యంత అవసరము. ఈ విషయమై పరాశర, శ్రీపతి, దివాకరదైవజ్ఞుల అభిప్రాయముల క్రమముగా వివరింపగలను.

ఈ జాతకమందు సర్వ గ్రహముల ఆధిపత్య, స్థితి, దృగ్యోగాది సంబంధముల విచారింపగా రవి, వ్యయాధిపతియై, రాహు నక్షత్రగతుడై, దశనుకేంద్రమందు పూర్ణ దిగ్బలుడై యున్నాడు. ఈ గ్రహమునకు దశమస్థాన స్థితిచే సమాన దిగ్బలము ప్రాప్తించిన కుజుని యుతి (వీరిరువురేక భాగగతులు) ప్రాప్తించినది. ఈ కేంద్ర స్థితిచే రవి కొంతతక్కువ ఫలములను కుజుడు శుభఫలములనుఇవ్వవలెను. కాని కుజునకు అస్తంగత్వము ప్రాప్తించుటచే కొంత దోషవదమైనది. వీరు దిగ్బలులై ఉత్తమ కేంద్రమందుయుతినొందుట కొంత మేలు. ఈస్థానమదు లగ్నరాజ్యాధియగు బుధుడు భద్రయోగముమంది వీరలకు 5 భాగలు ముందు ప్రకగతుడై ఆత్మకారకుడైయున్నాడు. శీఘ్రగ్రహము ముందు, వుంద గ్రహములు వెనుక యున్నందున రవి, కుజులకన్న బుధుడు యోగప్రదుడైనాడు. ఈ బుధుడు గురు నక్షత్ర గతుడయి సాధనశాఖ యందుండుట రవికుజులు రాహు నక్షత్ర గతులై యుండుట, కుజ రాహులకు నక్షత్ర పరివర్తన ప్రాప్తించుట గమనీయాంశములు. రాహువు శుక్రక్షేత్ర వర్తియైనందున యోగకారక శుక్రఫలములు కుజనక్షత్ర గతుడయినందున రాజ్యస్థాన స్థితి నొందిన కుజ ఫలములు ఇవ్వగలడు, ఈ హేతువచే ఈజాతకుడు శుక్రదశా రాహ్వంతరమున అమాత్యపదని వలంకరించినాడు. బుధరాహులు వర్గోత్తమస్థితి నొందుట ఉత్తమ ఫలప్రాప్తికి కారణము. దశాంశ చక్రమును పరిశీలింపగా ఈరాహువు శుక్రక్షేత్ర వర్తియై దశమ భావమున రవి కుజుల యుతినొంది యున్నాడు. లగ్నగతుడను శుక్రునకు దశమ భావగతుడగు కుజదృష్టి ప్రాప్తించినది. ఈ శుక్రునకు చతుర్థ కేంద్రమందు నీచభంగమొందిన శనిదృష్టి ప్రాప్తించినది.



ఈ దశాంశ చక్రమందలి విశిష్టత పరిశీలింపగా లగ్నధనాధి పతి నీచభంగమొంది లగ్నమును, లగ్నమందున్న మిత్రగ్రహమగుశుక్రుని వీక్షించు చున్నాడు. చతుర్థ లాభాధిపతి కుజుడు రవి రాహుల యుతి రాజ్యభావమునందు నొంది లగ్నమున లగ్నగతుడగు శుక్రుని వీక్షించుచున్నాడు. ఇందు రవి శనులకు నీచభంగము ప్రాప్తించుట రాహువు దశమ భావగతుడగుట లగ్నాధిపతికి దశానాథునకు దశమ మందుండుట. రాజయోగ గ్రహమగు రవికుజుల యుతి. పూర్ణశుభుడగు గురుదృష్టి నొందుట అత్యుత్తమ స్థితి. ఈజాతకుడు శుక్రదశా రాహ్వంతర మందు అమాత్యుడగుట రాశి చక్రమందున్న గ్రహ స్థితికన్న దశాంశమందున్న గ్రహ సంపత్తి అధికఫలమగుట నిస్సందేహము. గాన, రాజ్యభావము విచారించునపుడు రాశి చక్రము కన్న దశాంశచక్రము ప్రధానమను పరాశరమతము ఇందు సంపూర్ణముగ నిరూపింపబడుచున్నది. ఈ దశాంశయందు నీచభంగ మొందిన రవి శనులు ప్రబల శత్రువులయిన కుజ, శనులు సమసప్తక స్థితినొంది పరస్పర వీక్షణము గలిగి యున్నారు. ఈదృష్టి స్థితిఫలముల గురించి, ఋషులు భిన్నాభిప్రాయములు తెలిపి యున్నారు. ఈ హంశము రాబోవు వ్యాసమందు శాస్త్ర సమ్మతముగ వివరింపగలను. ప్రస్తుతాంశమునకు శనివీక్షణము వలన ప్రాప్తింపనున్న దోష విషయము కన్న గురువీక్షణచే ప్రాప్తించిన శుభము అత్యుత్తమము. కుంభరాశి గతుడగు గురు, విశిష్టత సర్వగ్రంథములయందు ప్రశంసింప బడియున్నది. అట్టి గురువీక్షణ నొందిన రాజ్య భాగపతు లగు రవి, కుజ రాహులుత్తమ ఫలదాతలనుట నిర్వివాదాంశము. శుక్రుడు రాశి నక్షత్ర గతుడగుట రాహువు కుజ నక్షత్రగతుడగుట ఈ జాతకునకు ప్రాప్తించిన శుక్రదశా రాహ్వంతరమందలి రాజయోగము నిరూపించు చున్నవి. పంచమ రాజ్యాధిపతియగు శుక్రుడు కేంద్రకోణ యుతమగు అధిమిత్ర క్షేత్రమగు మకరమున లగ్నగతుడగుట విశిష్టత గాన, ఈ జాతకుడు శుక్రదశారాహ్వంతర ప్రారంభమున రాజయోగము ప్రాప్తింప గుర్వంతరము తుదివరకు అనగా 20 డిసెంబరు 1966 వరకు ఈరాజయోగ మనుభవించుచుండుట యందాశ్చర్యము లేదు. రానున్న శన్యంతరము యితర గ్రహస్థితులవలని ఫలములు క్రమముగా వివరింపగలము.

సెకండరీ టీచర్లకు కరస్పాండెన్సు కోర్సు

బరోడా, కలకత్తా విశ్వవిద్యాలయాలలో ప్రారంభం: మరి ఆరు రాష్ట్రాలలో ప్రారంభించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

సెకండరీ టీచర్లకు బరోడా, కలకత్తా విశ్వవిద్యాలయాలలో కరస్పాండెన్సుకోర్సు ప్రారంభించుటకు నిశ్చయించారు.

ప్రాథమిక విద్యాలయాలలో పనిచేస్తున్న తర్ఫీదుపొందని ఉపాధ్యాయుల సౌకర్యం నిమిత్తం మరి ఆరు రాష్ట్రాలలో ఇట్టి కోర్సులు ప్రారంభించ దలచారు.

ఈ వివరాలు 1965-67వ సంవత్సరపు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖవారి వార్షిక నివేదికలో వివరించారు.

మూడవ ప్రణాళికాంతానికి ప్రాథమిక, మాధ్యమిక విద్యాలయాలలో మొత్తం 6.40 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో 73 శాతం తర్ఫీదు పొందినవారు, మద్రాసు, పంజాబు, కేరళ వంటి రాష్ట్రాలలో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు తగినంత మంది ఉన్నారు. అస్సాం, బెంగాలు వంటి రాష్ట్రాలలో వీరి కొరత ఉన్నది.

సెకండరీ విద్యాలయాలలో 1965-66లో మొత్తం 2.9 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో 61 శాతం తర్ఫీదు పొందినవారే.

ఎక్కువ మంది ఉపాధ్యాయులకు తర్ఫీదు నిచ్చుటకు వీలుగా, కేంద్రం రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేస్తున్నదని కూడా రిపోర్టులో పేర్కొనబడింది.

ఉపాధ్యాయుల వేతనాలను అధికం చేయవలసిన అవసరాన్ని గూర్చి ప్రభుత్వ విద్యాలయాలలోనూ ప్రయివేటు సంస్థల క్రింద పనిచేసేవారి వేతనాలలో ఉన్న తేడాలు తొలగించాలని కేంద్రం రాష్ట్రాలకు గత సంవత్సరం పొడవునా సూచిస్తున్నట్లు కూడా రిపోర్టులో పేర్కొనబడింది.

ఉపాధ్యాయుల ప్రోత్సహించుటకు ప్రత్యేక చెల్లింపులకూ, ఉత్తమ ప్రాథమిక, ఉపాధ్యాయులకు బహుమతులిచ్చుటకు నాల్గవ ప్రణాళికలో అయిదుకోట్ల రూపాయలు కేటాయించారు.

ఆంధ్ర ప్రదేశ్, బీహారు, కేరళ, మద్రాసు, మయిసూరు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ట్రిపుల్ బెనిఫిట్ స్కీమును ప్రారంభించారు. మిగిలిన రాష్ట్రాలూ వీటిని అనుసరించాలని కేంద్రం సూచించింది.

ఆరోగ్య పథకాల అమలు సమస్యలు

చర్చించటానికి 18నుండి గోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రణాళికలో ఆరోగ్యానికి సంబంధించిన పథకాలను అమలు పరచటములో ఎదురౌతున్న వివిధ సమస్యల గురించి చర్చించేందుకు ఆరోగ్య విద్య పరిపాలన వ్యవహారాల జాతీయ సంస్థ ఒక గోష్ఠిని యేర్పాటు చేసింది. యీ గోష్ఠి వారము రోజులు జరుగుతుంది. ప్రణాళిక సంఘ సభ్యుడు ప్రొఫెసర్ ఎం ఎస్. థాకర్, ఏప్రిల్ 18వ తేదీన దీనికి ప్రారంభోత్సవము జరుపుతారు. ఆరోజునే ప్రణాళిక సంఘ సభ్యుడు శ్రీ తల్లోక్‌సింగు కూడా ప్రసంగిస్తారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రాపితపరిక ఆరోగ్య సర్వీసులను అభివృద్ధి పరచటము మొదలైన విషయాలను ఈగోష్ఠిలో చర్చిస్తారు.

ఈగోష్ఠిలో పాల్గొనేవారు వేర్వేరు బృందాలుగా యేర్పడి ఆహార కల్తీ, అంటువ్యాధుల నివారణ మొదలైన విషయాలు గురించి చర్చిస్తారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖల మంత్రి డాక్టరు సుశీలా నయ్యర్, కుటుంబ నియంత్రణ వ్యవహారాల కమిషనర్ లెఫ్టినెంట్ జనరల్ ఎస్. పి భాటియ, ఈనెల 21వ తేదీన ఈదేశములో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను చర్చిస్తారు.

....

నగరములో నూతననాటకశాలసంస్థ

హైదరాబాదు, ఏప్రిల్ 17

ఈనెల 15వ తేదీన ఇస్లామియా బజార్ నం. 4-7-641 నందు స్థానిక కళాకారులు శ్రీయుతులు పాందూరు శేఖరరావు, యన్. హనుమంతరావు, ఎ. సుబ్బారావు పి రామకృష్ణ, ఎస్. రాజేశ్వరరావు ఎ కుమార స్వామి, యం. మద్దిరెడ్డి, ఎన్. కుమారస్వామి, శ్రీమతి మల్లాది విజయలక్ష్మి సమావేశమై నాటక కళను ప్రోత్సహించుటకునూ ఇతర సాటి సంస్థలు కళాకారులను నూతన నటులను ఉత్సాహపర్చుటకునూ నిర్విరామముగా నాటక ప్రదర్శన లిచ్చుటకై "శ్రీ వీరాంజనేయ డ్రమెటిక్ అసోసియేషన్" అను నూతన నాటక సంస్థను స్థాపించారు.



అధ్యక్షత వహిస్తున్న ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ వి.బి. రాజు

ప్రారంభోత్సవంచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి

విద్యాధరపురంలో ఆర్. టి. సి. వర్క్‌షాపు

నేడే ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 17

విజయవాడ సమీపంలో విద్యాధరపురంలో రోడ్డు రవాణా సంస్థ వారు ఏర్పాటుచేసిన ప్రాంతీయ వర్క్‌షాపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 18 వ తేదీ సోమవారము సాయంత్రము 7-30 గంటలకు ప్రారంభోత్సవము చేస్తారు; ఈప్రారంభోత్సవానికి రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహిస్తారు.

ప్రస్తుతం రోడ్డు రవాణా సంస్థకు 2100 కు మించి బస్సులున్నాయి. వీటిలో సాలుకు కనీసం 700 బస్సులయినా ఓవర్ హాల్ చేయవలసి వుంటుంది.

హైదరాబాదులోని వర్క్‌షాపులో నెలకు 80 బస్సులకు మించి ఓవర్ హాల్ చేసే అవకాశాలులేవు. అందుచేత లైట్ వర్క్‌షాపులకు బస్సులను పంపవలసివస్తున్నది.

రెండు వేల బస్సులతో పనిచేస్తున్న సంస్థ ఈ విషయంలో స్వయం సహాయానికి ప్రయత్నించటం తప్ప గత్యంతరంలేదు అందుచేత ఆంధ్ర ప్రాంతములో ఒక వర్క్‌షాపునుఏర్పరచుటకు నిశ్చయించారు.

ఈ వర్క్‌షాపు విజయవాడలోని విద్యాధరపురంలో అరు ఎకరాల స్థలములో నిర్మించబడింది. భవనాలనిర్మాణానికి రు. 21 లక్షలు, యంత్ర పరికరాలకు నాలుగు లక్షల రూపాయలు ఖర్చయినాయి.

ఈ వర్క్‌షాపులో ప్రస్తుతం 500 మంది కార్మికులు పని చేస్తున్నారు. సాలుకు 1600 బస్సులను ఓవర్‌హాల్ చేసే స్థితికి వచ్చినపుడు కార్మికుల సంఖ్య వెయ్యికి పెరుగుతుంది. ప్రస్తుతం ఈ వర్క్‌షాపులో నెలకు 180 బస్సులు 800 ఇంజన్‌లు ఓవర్‌హాల్ చేయబడుతున్నాయి. 1967 వ సంవత్సరానికి వర్క్‌షాపు యంత్రాల ఉత్పత్తి శక్తిని వినియోగించేస్థితిలస్తుందని భావించబడుతున్నది. అప్పుడు రెండు వర్క్‌షాపులూ కలసి సాలుకు వెయ్యి బస్సులు, 1500 ఇంజన్‌లు ఓవర్‌హాల్ చేయగలవు వంద బస్సులకు పలు రకాల రిపేర్లుచేసే అవకాశం కూడా వుంటుంది.

విద్యాధరపురంలోని వర్క్‌షాపు ఆంధ్ర ప్రాంతంలోని 12 డిపోలలోని 859 బస్సులకు ఓవర్‌హాల్, రిపేరు పనులకు సరిపోతుంది.

అవసరమైనవిడిభాగాల కొనుగోలు చేసే అధికారంకూడా ఈవర్క్‌షాపుకు ఉండటం చేత, రిపేరులో జాప్యం ఉండదు రిపేర్లలో, ఓవర్‌హాలులో, ఆంధ్రజిల్లాలనుండి బస్సుదూరములో ఉన్న హైదరాబాదుకు బస్సులను చేరవలసిన పని తప్పుతుంది.

వర్క్‌షాపు అనుబంధంగా ఆంధ్ర ప్రాంతాలలోని సిబ్బందికి తర్ఫీదు కేంద్రంకూడా ఏర్పరుచబడింది.

58 స్టాపు క్వార్టర్సు నిర్మించారు. ఉద్యోగులకు నరుకు నమ్మే సహకార సంఘం, వైద్య సహాయానికి వైద్యశాలకూడా ఏర్పరుచబడ్డాయి.

కార్పొరేషన్ ఆధ్వర్యాన పటమటలో హైర్లర్ రిక్రేడింగు హాలుకూడా నిర్వహించబడుతున్నది. గతవదినెలల్లో ఇచ్చటమొత్తం 5067 హైర్లు తయారైనాయి. సాలుకు 12,000 ఉత్పత్తి చేయగల శక్తి ఈయూనిటుకుకున్నది.

రోడ్డు రవాణాసంస్థ స్వయంసమృద్ధికి చేస్తున్నకృషిలో ఇదొక చరిత్రాత్మక దశఅని చెప్పతగినది. ---

కాంగ్రెసును ఓడించుటకు ప్రతిపక్షాల సర్దుబాట్లు

సంయుక్త సోషలిస్టుపార్టి కృషి

లక్నో, ఏప్రిల్ 17

కాంగ్రెసును ఎన్నికలలో ఓడించుటకై, ప్రతిపక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు చేసికొనుటకు తమపార్టి నిశ్చయించినట్లు సంయుక్త సోషలిస్టు పార్టి నాయకులు శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు.

వీరు జనసంఘము, రెండు వర్గాల కమ్యూనిస్టులతోనూ స్వతంత్ర పార్టితోనూ సంప్రదింపులు జరిపారు.

ప్రతిపక్షాలు ఎన్నికల సర్దుబాటు చేసికొంటే మాత్రము, కాంగ్రెసు అధికారానికి వచ్చే అవకాశమే లేదని అన్నారు.

....

హైదరాబాద్ హిందీ ప్రచారసభ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 17

హిందీ ప్రచారసభ హైదరాబాద్ 1966 ఫిబ్రవరి 26, 27, 28 తేదీల్లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఈ దిగువ తేదీల్లో ప్రకటించబడతాయని పరీక్షాకార్యదర్శి తెలియజేస్తున్నారు ఏప్రిల్ నెలలో పరుసగా జయా తేదీలలో, వారిగిబోధ్ - 20; ప్రవేశ్ - 21, ప్రథమ - 22, మధ్యమ - 23, ఉత్తమ - 24, హిందీ విశారద - 25, హిందీ భూషణ్ - విద్వాన్ - 26.

ప్రజాప్రతినిధులకు శ్రీసంజీవరెడ్డి హితవు

మద్రాసు, మైసూరు రాష్ట్రాలవారి ఆదర్శాన్ని పాటించుమని విజ్ఞప్తి

ఖమ్మం, ఏప్రిల్ 17

తాష్కెంట్ ఒప్పందాన్ని భారతదేశంలో గౌరవించుమని పాకిస్తాన్ కు కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రెండున్నర లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన కాంగ్రెసు కార్యాలయ భవనాలకు శ్రీ సంజీవరెడ్డిపేరిట నామకరణం చేశారు. ఆ భవనాన్ని శ్రీ సంజీవరెడ్డి ప్రారంభించారు.

చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణ ప్రమాదం ఉన్నది గనుక దేశఐక్యతను కాపాడవలసి వుంటుందని శ్రీ రెడ్డి హితవు చెప్పారు.

కొన్ని రాష్ట్రాల శాసన సభలలో జరుగుతున్న అల్లరుల యెడల మంత్రితను ఆందోళనను వెలిబుచ్చారు ప్రజాందోళనను, ఆందోళన కారులు ప్రజల ఆస్థిని నాశనం చేయటాన్ని మంత్రి బరపించారు. మద్రాసు, మైసూరు రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు గౌరవ ప్రదంగా ప్రవర్తిస్తున్నారని మంత్రి మెచ్చుకొన్నారు.

రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ప్రతిపక్షాల వలలో పడకుండా ప్రజలను హెచ్చరించారు. కాంగ్రెసు తన్న దేశములో స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగల సంస్థ మరేది లేదన్నారు.

శాసనమండలిఅధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభకు అధ్యక్షత వహించారు

1966-67 సంవత్సరాంతానికి ఆహారధాన్యాల ఉత్పత్తి 9.70 కోట్ల టన్నులు

కేంద్రప్రభుత్వంచే వ్యవసాయాభివృద్ధి లక్ష్యాల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

వ్యవసాయరంగంలో స్వయం సమృద్ధి సాధనకు భారతప్రభుత్వం నూతన పథకాన్ని సృష్టించింది.

1966-67 వార్షిక ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి చెందిన భాగాల వివరాలు ఇపుడు లభిస్తున్నాయి. గత సంవత్సరంకంటె ఈసంవత్సరం వ్యవసాయ కార్యక్రమాలకు ఇరవై కోట్ల రూపాయలు అధికంగా కేటాయించబడింది. కేంద్రంలోని వ్యవసాయ శాఖను పూర్తిగా పునర్నిర్మిస్తున్నారు.

1965-66వ సంవత్సరంలో వ్యవసాయ అభివృద్ధి పథకాలకు రు 206.8 కోట్లు కేటాయించగా రు.1966-67వ సంవత్సర పథకాలకు రు. 288.18 కోట్లు కేటాయించారు. ఇదికాక, కేంద్రం నిర్వహించే కార్యక్రమాలను అదనంగా 35 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు.

నాల్గవ ప్రణాళికా కాలములో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 12.50 కోట్ల టన్నులుగానూ, 1966-67 వార్షిక లక్ష్యం 9.70 కోట్లుగానూ నిర్ణయించబడింది.

రాగులు, జొన్నలు, సజ్జలు, మొక్కజొన్నల ఉత్పత్తి పెంచుటకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. వరి, గోధుమల ఉత్పత్తి పెంచుటకు ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టారు.

పప్పుధాన్యాల ఉత్పత్తి పెంచుటకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ పథకాలకు 1966-67 వార్షిక పథకంలో 3 కోట్ల రూపాయలు కేటాయించారు.

పశువుల మేతకు ప్రత్యేక పథకాలు చేపట్టారు. ఈ పథకాలకు 1966-67 వార్షిక పథకంలో 1 కోటి రూపాయలు కేటాయించారు.

పశువుల పెంపకానికి ప్రత్యేక పథకాలు చేపట్టారు. ఈ పథకాలకు 1966-67 వార్షిక పథకంలో 1 కోటి రూపాయలు కేటాయించారు.

పశువుల ఆరోగ్యానికి ప్రత్యేక పథకాలు చేపట్టారు. ఈ పథకాలకు 1966-67 వార్షిక పథకంలో 1 కోటి రూపాయలు కేటాయించారు.

పశువుల పెంపక

బొగ్గు గనుల నిర్వహణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

గడచినసంవత్సరం అక్టోబరు నెలలో దేశంలో 822 బొగ్గు గనులు పనిచేస్తున్నట్లూ వీటిలో రోజుకు సగటున 428.17 మంది కార్మికులు పనిచేస్తున్నట్లూ, గనుల ప్రధాన ఇన్‌స్పెక్టర్ అధికారికంగా ప్రకటించిన లెక్కల బట్టి తెలుస్తున్నది. అంతకుముందు నెలలో దేశంలో 822 గనులు పని చేస్తున్నాయి. వాటిలో రోజుకు సగటున 408,097మంది కార్మికులు పని చేశారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం డిచ్చుపల్లి శాఖ ఎన్నికలు

డిచ్చుపల్లి, ఏప్రిల్ 17

ఇటీవల ఖిల్వాడి ఉన్నత పాఠశాలావరణలో సర్వసభ్య సమావేశం శ్రీ మిర్జా అసదుల్లాబేగ్, సంఘ ఉపాధ్యక్షులవారి అధ్యక్షతలో జరిగినది. 1966 సంవత్సరమునకు ఈ క్రింది విధముగా కార్యనిర్వాహకవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినది. శ్రీయుతులు బి. సుబ్రహ్మణ్యశర్మ కార్యదర్శి నిజామాబాదు జిల్లా శాఖగారు ఎన్నికల పర్యవేక్షణ జరిపారు.

అధ్యక్షుడు శ్రీ టి. రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు శ్రీ సి. పురుషోత్తమరాజు, కార్యదర్శి శ్రీ టి. శ్రీధరరావు, సహాయకార్యదర్శి శ్రీ టి. నర్సారెడ్డి, కార్యదర్శి (ఫయిజాన్సు) కె. శంకరయ్య, ఆర్థికసంఘం సభ్యులు శ్రీ జి. శేషాద్రి, శ్రీ యం. లింగోజి.

అందముగా నూ, ఆరోగ్యముగా నూ వుండాలంటే ఏమిచేయాలి?

"మనం తినే ఆహారాన్నిబట్టే మన శరీరపు అంగసౌష్ఠవమూ, కండరాల అభివృద్ధి, చర్మము, జుట్టు, గోళ్ళు, పళ్ళు కళ్ళలోని రంగులు ఆధారపడి వుంటాయి. అందంగా కనబడాలంటే ఉత్తమమైనవని, సరియైన ఆహారము తీసుకోవడం సరియైన ఆహారం తీసుకోవడంద్వారానే మన శరీరపు చర్మములో పచ్చే పులిసిరికాయలు, మొటిమలు, జిడ్డుకారడం మొదలయిన వాటిని రాకుండా చేసుకోవచ్చు.

ఈ మాటలను సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తు సభ్యురాలయిన ఆచార్య ఎ. పొక్రొవిస్కీ ఇటీవల మాస్కో రేడియోలో స్త్రీల అందమునకయిన ఆరోగ్యంకయిన వారు తినే ఆహార ప్రభావం ఎలా వుంటుంది అనే విషయముపై ప్రసంగిస్తూ చెప్పారు

ఆహార పోషణకు మూడు ముఖ్యమైనవి. అవేమిటంటే మితంగా తినడం పూర్తి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం ఆహారాన్ని తీసుకోవడంలో ఒక క్రమపద్ధతిని ఖచ్చితంగా అనుసరించడం. అమితంగా తినడం మూలముగా శరీర ఆకృతి పెడిపోతుంది. చురుకుదనం వుండదు. శరీరం లావెక్కి అసహ్యకరమైన ముడతలువస్తాయి. భారీకార్యకలాపాలకుఅవసరమైనంత ఆహారాన్నే తీసుకోవాలి. సహజంగానే వయస్సు ముదురుతూన్న కొలదీ చురుకుదనము పనిచేసేశక్తి తగ్గిపోతూ వుంటాయి. ఆహారం మనం తినే ఆహారంలో ఎక్కువ శాతాలు వుండకుండా చూసుకోవాలి.

లావెక్కే లక్షణం గలవారు మొట్టమొదట తమ ఆహారాన్ని తగ్గించాలి. రోజుకి 200-300 గ్రాముల రొట్టె కంటే ఎక్కువ తినకూడదు. స్త్రీలకు అత్యంత "ప్రమాదకరమైన శత్రువులు" పంచదార, తీపి పదార్థములు, తీపి వస్తువులను తినకుండా వుండలేనంతగా తేనెకాని, జామ్‌గాని తీసుకోవడం మంచిది, వల్ల జామ్‌లో "సి" విటమిన్ నే ప్రధాన అమ్ల పదార్థము ఎక్కువగావుంటాయి అన్నారామె.

అందంగాను కళకళలాడుతూనూ వుండాలంటే శరీరానికి ముఖ్యమైన మాంసకృత్తులు కొవ్వు పదార్థాలు విటమిన్‌లు, ఖనిజాలు సరియైన పాళ్ళలోవుండే ఆహారాన్ని తీసుకోవడము మంచిది.

శరీరానికి కావలసిన మాంసకృత్తులు ఆయా వస్తువులనుబట్టి వుంటాయి. అయినప్పటికీ యునకులు (సరిపడ బలమున్నప్పుడు) రోజుకి సుమారు 80 గ్రాముల మాంసకృత్తులు తీసుకోవాలి పాలు, పెరుగు, చీజ్, మాంసం, కోడిగుడ్డు, కొన్ని కూరగాయలు మొదలయిన వాటిలో మాంసకృత్తులు బాగావుంటాయి.

"సుందరమైన చర్మము స్త్రీలు అందాన్ని ఇనుమడింపజేస్తుంది. మంచి రంగు, మెత్తని నున్నితమైన చర్మము ఎల్లప్పుడూ ఆకర్షణీయంగావుంటుంది శరీర మర్దన అందుకు తోడ్పడుతుంది. అందంగా కనబడటానికి మేకప్ చేసుకోవడముఉత్తమనాగరికమనేపొరబాటు అభిప్రాయంచాలమంది స్త్రీలకు వుంటుంది. అది విచారకరమైన విషయము" అని కూడా చెప్పారామె.

చర్మ సౌందర్యం ఎక్కువగా శరీరములోని గ్రంథులు స్రవించే రసాల మీద, ఆ రసాలలోని రసాయనిక పదార్థాలమీద ఆధారపడి వుంటుంది. అవన్నీ సరియైన పాళ్ళలో వుండాలి. ముఖానికి కావలసిన ఉత్తమ క్రీమ్‌ను చర్మమే తయారుచేస్తుంది దానికి సహాయం చేయడమే స్త్రీల కర్తవ్యం. అందుకు రోజుకి ఒకటి రెండు పెద్ద చంచాల చమురును ఆహారంలో తీసుకోవడము మంచిది. ఆరోగ్యానికి అందానికి విటమిన్‌లు చాలా ముఖ్యమైనవి.

"బి" గ్రూపు విటమిన్‌లు రొట్టెలోనూ, కాయధాన్యాలలోనూ కాకారాగా లభిస్తాయి. చాలావిటమిన్‌లు ధాన్యాలపై పొట్టులోనే వుంటాయి. పొట్టు తీసివేసిన పప్పులు వాటితో చేసిన పిండి తెల్లగా పాలిష్ చేసిన బియ్యం మొదలయిన వాటిలో విటమిన్‌లు చాలా తక్కువగా వుంటాయి.

"ఉత్తమమైన లేక సంయుక్తమైన ఆహారం తీసుకోవడం నిత్యం శరీర వ్యాయామం చేయడమనేవి మన ఆరోగ్యాన్ని, అందాన్ని పనిచేయగలశక్తిని ఇనుమడింపజేస్తాయి" అని ఆచార్య పొక్రొవిస్కీ తమ ప్రసంగములో చెప్పారు.

(సోవోస్తీ వార్తాసంస్థ)

సెంట్రల్ రైల్వే

సికింద్రాబాద్‌లో ఐఆర్ ఎస్ ఇటి, ఆఫీసర్ల హాస్టల్ నిర్మాణానికి టెండర్లు స్వీకరించే తేదీని 21-4-66 మధ్యాహ్నం 18-00 గం॥ నుండి 5-5-66 మధ్యాహ్నం 12-00 గం॥ వరకు పొడిగించబడింది.

టెండర్ ఫారములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జడ్ II/ సికింద్రాబాద్ కార్యాలయం నుండి రు. 2/- చెల్లించి 4-5-66 మధ్యాహ్నం 18-00 గం॥ వరకు పొందవచ్చును.

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు



ఒక వేళ మీరు చిన్న తనములో పెద్దగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా పొరపాటుమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు వారి విధములైన గుప్తరోగములను వయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం॥, సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

ప్రకటన

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో 1-5-66 నుండి 31-8-67 వరకు "అర్జాయ్ వసూలు హక్కు" కొరకు టెండర్లను సీల్డు కవర్లలోవుంచి పైన "అర్జాయ్ వసూలు హక్కుకై టెండరు" అని వేర్కొని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకార్యాలయంలో వుంచబడిన టెండరు పెట్టెలో 28-4-66 శనివారం మ॥ 12-00 గంటలలోపు వేయవలెను.

2. ప్రతి టెండరువెంట కోరబడిన ధరావతు పైకంకింద రు 10 000/- కంటోన్మెంట్ ట్రెజరీలో చెల్లించి రసీదు అతకవలెను. అట్టి పైకము గెలుపొందిన టెండరుదారు విషయంలో కంట్రాక్టు నిర్వహణలో సెక్యూరిటీ డిపాజిట్‌గా కంటోన్మెంట్ బోర్డుచే స్వీకరించబడును.

3. గెలుపొందిన టెండరుదారు, తన టెండరు ఆమోదించినట్లుగా తెలిపిన తేదీనుండి 7 రోజుల లోపు టెండరు చేసిన పైకములో 6 వ వంతు పైకం చెల్లించవలెను. పరియు మిగతాపైకము కి తెలపరి వాయిదాలలో చెల్లించవలెను. మరియు కంటోన్మెంట్ పేర మిగతాపైకమునకు స్థిరాస్తి తాకట్టు పెట్టుకు రిజిస్టర్ దస్తావేజుద్వారా అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను లేక తనకు అర్జాయ్ వసూలు అప్పగించేలోపు కంట్రాక్టు పూర్తికాలమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నిర్ణయించబడిన ఫారములో బ్యాంకు గ్యారంటీ యివ్వవలెను.

4. ప్రత్యేక సమావేశంలో కంటోన్మెంట్ బోర్డుచే టెండరుదార్లు కాని లేక వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షంలో ఆదేరోజు మ॥ 12-15 గం॥ లకు టెండర్లు తెరువబడును.

5. ఇతర నిబంధనలు, షరతులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో పనిరోజున ఉ॥ 10-0 నుండి సా॥ 16-0 గం॥ మధ్య చూడవచ్చును.

(సం) ఎస్. ఎస్. అహులువాలియా
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సికింద్రాబాద్ కంటోన్మెంట్

సికింద్రాబాద్
తే. 14-4-66

వ్యవసాయవిజ్ఞానం:

వరిపంట రాలబడిని ఎక్కువచేయడమెలా?

వరిసాగులో అనేక సంవత్సరాల అనుభవాన్ని పురస్కరించుకుని వరిపంట రాలబడిని ఎక్కువ చేయడానికి కొన్ని సూత్రాలను రైతులకు చెప్పగల్గుతున్నాను. మాఅభిప్రాయములో వరిపంట రాలుబడిని ఎక్కువ చేయడానికి తోడ్పడేవి ముఖ్యముగా మూడు విషయాలు-అవి ప్రాణవాయువు, శ్వేతధాతువు (అల్యుమిన్)భూమిని చదును చేయుట.

అంటే, ఇవి వరివిషయాలు ముఖ్యపాత్రను నిర్వహించవని అర్థంకాదు. ఉదాహరణకు మేలురకం విత్తనాలు వాడుట, భూమిని పదును చేయడం, సకాలంలో నాట్లువేయడం, తెగుళ్ళు రాకుండా చూడటం మొదలైన అంశాలు చాలా ముఖ్యమైనవి అనేకాక, వరిసాగుకేసే రైతులు తీసుకోవలసిన చర్యలు ఇంకా చాలా ఉంటాయి. కాని, ఇక్కడ వరిపంటకు సంబంధించిన కొన్ని ప్రత్యేక విషయాలను గురించి మాత్రమే చర్చిస్తాను.

ప్రాణవాయువు

పంటకు కూడా ప్రాణ వాయువు లేకుండా బతకజాలదని మనకు తెలుసు అయినప్పటికీ వరిమొక్కలు, ప్రాణ వాయువు ధారాళముగా లభించని నీటితో నిండిన భూములలో పెరుగుతుంది. దానికి శక్తి ఎక్కడ నుంచి వచ్చింది? ఆ మొక్కకొమ్మలలోనూ పోచలు (ఆకులు)లోనూ గాలి అరల (రంధ్రాలు) తోనిండిన పొర ఒకటి ఉంటుంది. అవి అరంధ్రాల గుండా గాలిలోని ప్రాణ వాయువును పీల్చుకుని వేరులలోనవో మొక్క యొక్క మిగతాభాగాలకు దానిని అందజేస్తాయి.

అలా అవి నీలోనున్న ప్రాణవాయువును వరిమొక్క తీసుకోవడంతో కూడదు నీళ్ళకి వేరులో వుండే గాలి రంధ్రాలతో కూడిన పొర మొదలే పర్వడదు వరినిత్తులు మొలకెత్తి వస్తుంటే చిన్నవేరుకు గోధుమ, జార్జి మొదలయిన కాయధాన్యాల విత్తులకాలూకు వేరులకూ తేడా ఏమీలేదు. అప్పుడు దానిపైభాగంమీద మూలికాకేశాలుంటాయి. గాలి అరలతోకూడిన పొరవుండదు.

మట్టిలో, వరిమొక్కకు హాని కరమైన హైడ్రోజన్ సల్ఫైడ్, బుటిక్ అమ్లము, సియానిక్ మిశ్రమాలు వుండవచ్చు. ఈ పదార్థాలవల్ల విష ప్రభావాలు కలుగకుండా వరిమొక్క తన వేరులకు ప్రాణ వాయువును సప్లయిచేయటమే కాకవేలో వుండే వేరు కూడాప్రాణవాయువుని సరిపరేస్తుంది దీని ఫలితంగా ప్రతి వేరు చుట్టూ ఒక ప్రాణవాయువు పూరిత మండలం ఏర్పడుతుంది. ఆ ప్రాణ వాయువు, విషపదార్థాలను నాశనము చేస్తుంది.

అయినప్పటికీ, వరిమొక్క, మట్టి పయి తన ప్రభావాన్ని బాగా చూపగలిగేటందుకు దాని వేరులమీద వుండే పైపొరను, మూలికా కేశాలతోసహా, తొలగించడం అవసరం. లేకపోతే వేరులోపలి అరలలో వుండే ప్రాణ వాయువు భూమిలోకి ప్రవహించదు. అయితే, ఈ వేరుల వుపరిర్మాణాలకొంతకాలం పడుతుంది.

ఆందువేత, అరంభదశలో వరి మొక్కల ప్రతుకు, ఇచ్చట నేలలో ప్రాణవాయువు వుందా లేదా అనేవిషయం నీద ఆధారపడి వుంటుంది. ఆ దశకు కావలసినంత ప్రాణవాయువు కనక మట్టిలో వుంటే అవి బతుకుతాయి, లేకుంటే చచ్చిపోతాయి పరోలా చెప్పాలంటే, వరినాట్లు వేసే టప్పుకు అనేలలో ఎంత ప్రాణవాయువు వుందనే దానిపై పంట ఆధారపడి వుంటుంది.

త్వరలోనే ప్రాణవాయు ఎరువులు

వరిపంట పండించే ప్రతి రైతూ-అధిక పంటను సాధించాలంటే- నాట్లు వేసేసమయంలో ఆభూమిలో ఎక్కువ ప్రాణవాయువు వుందేట్లు చూడాలి అందుకోసం చక్కని ముద్దగు నీటి పారుదల ఏర్పాట్లుండాలి. కోతలు అయిన వెంటనే భూమిని లోతుగా దున్ని విడిచిపెట్టాలి. నాట్లు వేయడానికి ముందుకూడా భూమిని ఒకసారి మెట్టదుక్కి దున్నాలి. ఒక పంటకూ మరోపంటకూ మధ్యకాలములో పిడవకాలపు ఇతర ధాన్యాలు పండించడం కూడా మంచిది. త్వరలోనే మనకి ప్రతజని, ఖాస్యతవు ఎరువులతోపాటు ప్రాణవాయువు ఎరువులు కూడా వస్తాయి. ప్రాణవాయువు ఎక్కువగా సప్లయి అయితే వరిపంట రాలబడి ఎక్కువ అవుతుందని మేము చేసిన పరీక్షలు తెలిపాయి.

నత్రజని ఎరువులు

వరిచేలకు వేసే రసాయనిక పోషక పదార్థాలలో నత్రజని చాలా ముఖ్యమైంది అంటే, వరిచేలకు ఖాస్వరము పొటాసియము అవసరములేదనిఅర్థం. కాని, నీటి ముసక ఎక్కువగా వుండే భూములకు ఈ రెండు ఎరువులూవేయడం మంచిది.

రసాయనిక నత్రజని ఎరువులలో నత్రజని రెండు రూపాలలోవుంటుంది. అవేవంటే, నైట్రేట్ అమోనియాలు నైట్రేటు లు వరికి పనికి రావు ఎందుకనేతనంటే చేలకు నీరుపెట్టినప్పుడు అందులో వుండే అనరోబిక్ మైక్రోసూక్ష్మజీవులు త్వరగా చనిపోయి నీటితో కొట్టుకుపోతాయి. అమోనియా ఎరువులు అలా కాదు. నీరు పెట్టినప్పుడు అవిపోకుండావుంటాయి. మొక్కలు వాటిని బాగా జీర్ణించుకుంటాయి. అందుచేత వరిచేలకు అమోనియం సల్ఫేటు ఎరువులను ఉపయోగించడం మంచిది.

అయినప్పటికీ అమోనియా ఎరువులలోకూడా కొన్ని లోపములున్నాయి. అమోనియం సల్ఫేటుమ వరి మొక్క లేకాకుండా కలుపు మొక్కలుకూడా త్వరగా జీర్ణం చేసుకుంటాయి తత్ఫలితంగా వరిచేనుకు కావలసిన నత్రజనిలోపం ఏర్పడుతుంది.

సేంతధాతువు

నాట్లువేయడానికిముందుపొలానికి, ముందు శ్వేతధాతువు ఎక్కువగా వుండే పచ్చిఎరువులు వేయడంకూడా మంచిది. దీనిమూలముగ భూమిలోఅమోనియా ప్రవంపై పొరలోనేగాక, వెరులు పారే కింద పొరలలోకూడా బాగా జరుగుతుంది. చిక్కుడుమొక్కలలో ఎక్కువ శ్వేతధాతువు వుంటుంది. అందుచేత, ఒక వరిపంట, రెండవ వరిపంటకుమధ్య చిక్కుడు వేయడం మూలముగా, వరిపంట, రాలబడి ఎక్కువ అవుతుంది.

ఢాకాలో ఆయూబ్ ఖాన్ లీషాప్‌చీల సంప్రదింపులు

దురాక్రమణ నిగ్రహణకు సహాయం చేస్తామని పాకిస్తాన్‌కు చైనా హామీ

ఢాకా, ఏప్రిల్ 17

ఢాకాల్లో చైనా అధ్యక్షులు దిగగానే, అనుకోకుండా ఉభయ దేశాల నాయకుల మధ్య సంప్రదింపులకు ఏర్పాట్లు జరిగాయి.

పాకిస్తాన్‌లో చైనా అధ్యక్షులు లీషాప్‌చీ జరుపుతున్న అధికారయాత్రలో ఇది అంతిమదశ.

చైనాఅధ్యక్షులు పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో, చైనా విదేశాంగమంత్రి చెన్ యీ సంప్రదింపుల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిగినట్లు తెలుస్తున్నారు.

మొన్న చైనా అతిథులు గౌరవార్థం జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ చైనా విదేశాంగమంత్రి చెన్ యీ అమెరికా మీద ప్రతీకారంగానూ, సోవియట్ యూనియన్ మీద అవ్యాజవిద్వేషంగానూ విమర్శలు కురిపించారు.

చైనా నాయకులు ఇచ్చటి నుండి బర్మావెళతారు.

నిన్న జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ చైనాపాకిస్తాన్ స్నేహసంబంధాలను దురాక్రమణలను ఎదిరించాలన్న ఉమ్మడి లక్ష్యమేనని లీషాప్‌చీ అన్నారు.

విందులో ప్రసంగిస్తూ, మరొకసారి భారతదేశం దురాక్రమణను పూనుకొంటేతాము పాకిస్తాన్‌కు సహాయము చేస్తామని మరొక సారి చైనా నాయకులు హామీనిచ్చారు.

చంద్రమండలంలో రోదసీనౌకలు దిగేఅవకాశం

కలదని సోవియట్ శాస్త్రవేత్త మస్తిస్లావ్ కెల్డిష్ వివరణ

మాస్కో, ఏప్రిల్ 17

చంద్ర మండల ఉపరితలము మీద వున్న రేడియో ధార్మికశక్తి, మానవుడు చంద్ర మండలం మీద దిగటానికి ప్రతిబంధకంకలేదని లూనా 10 పంపిన సమాచారంవల్ల తెలుస్తున్నదని రష్యా శాస్త్రవేత్తలు ప్రకటించారు.

సోవియట్ శాస్త్రవిజ్ఞాన అకాడమి అధ్యక్షులు ఎమ్‌స్లావ్ కెల్డిష్ రోదసీనౌకలు చంద్ర మండలంలో దిగవచ్చునని. కాని అవి తిరుగు ప్రయాణంలో భూమి మీది గ్రహాలను తీల్చుకొని రావటము ఒక సమస్యగా వున్నదనీ అన్నారు.

లూనా 10 పంపిన సమాచారము పయి వీరు పత్రికా ప్రతినిధులకు వివరించారు. భూమిచుట్టూ రేడియో ధార్మికశక్తి ఉన్న పొరకాకి పంపిన రెండు కుక్కలమీదఆజాంఛనీయమైన ప్రభావం ఏమీ నడలేదనీ కాని దీర్ఘకాలం తర్వాత దాని ఫలితాలు కనుగొనవచ్చునని అన్నారు.

స్వీకారం

గొడగూచి

(బాలభక్తి కావ్యము)

రచన: శ్రీ వేదాంతం కాళీనాథం

ప్రతులకు: రచయితవేర చేమలవాడ (పోస్టు) నిరిమిల్లా (జిల్లా) నరసాపురం

సామెతలు

సేకరణ: శ్రీ గట్టినేని రామస్వామి చౌదరి

పు 60 వెల రూ. 1.25

ప్రతులకు:

శ్రీ వేణుశేశ్వర గ్రంథమాల

విజయ వాడ-2

శ్రీ వేంకటేశ్వర పరిమాత్మాష్టకము

రచన శ్రీ తోట నాదము శెట్టి

పు 80 వెల రూ. 1

ప్రతులకు: పొత్తపల్లి, తేళ్ళపల్లి పోస్టు

కృష్ణా జిల్లా

మద్యపాన నిషేధం

సందేహాలు-సమాధానాలు

మూలం: శ్రీ మొగార్జి దేశాయి

అనువాదం:

శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి

బుక్‌పోస్టు ఖర్చులకుగాను 15 పైసల స్టాంపులతో ఈ క్రింది చిరునామాకు వ్రాయవలెను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యనిషేధ మండలి నాంపల్లి-హైదరాబాదు

ప్రణవమాత

(మాసపత్రిక)

సంపాదకులు:

శ్రీ స్వామి లింగేశ్వరస్వామి

ప్రచురణ:

శ్రీ స్వామి లింగేశ్వర నిలయం

28-8-561, శాలిబండ

హైదరాబాద్-1

విజ్ఞానవల్లరి

నందిపేట పంచాయతీ సమితి మాధ్యమిక పాఠశాల

రజత వార్షికోత్సవ సంచిక

(నిజామాబాదు జిల్లా)

ప్రణాళికల మంత్రి శ్రీ అశోక్ మెహతా అమెరికా యాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రణాళికల మంత్రి శ్రీ అశోక్ మెహతా అమెరికా బయలుదేరారు. మార్గమధ్యంలో వీరు లండన్‌లో ఆగారు. వీరు అమెరికా ప్రభుత్వ ఆదేశం చేయగల ఆర్థిక సహాయపువిధానాలపయి సంప్రదింపులు జరుపుతారు.

వీరు నేటిరాత్రి లండన్‌కు బయలుదేరుతారు.

భారత దేశం అమెరికావద్ద, దాని అనుయాయి దేశాలవద్ద కలిపి నాలుగువేల కోట్ల రూపాయలబుణాన్ని సంపాదించదలచింది.

అలాచేస్తే రసాయనిక నత్రజని ఎరువులు అవసరమేవుండదు.

అంటేగాక, చిక్కుడు చేయడంవల్ల చేలలో మార్పు వస్తుంది. దాని లోకి గాలి ఎక్కువ చొరబడుతుంది. విషపదార్థాలను కూడా అది నశింపచేస్తుంది, చిక్కుడు దొట్ట పశువులకు మంచి గ్రాసం కూడా ఉపయోగపడుతుంది. చిక్కుడు గింజలు మనకి మంచివిలువైన ఆహారము అని వేరే చెప్పనక్కరలేదు.

సోవియట్ దేశంలో వరికి ఈమాదిరి తోడు పంటలుగా, లవంగాలు, తీగాలంలో పండే బటానీలు, కొన్ని ప్రాంతాలలో సోయాచిక్కుడు పండించబడుతున్నాయి. ఇదే విధముగా మనదేశపు వాతావరణ పరిస్థితులను బట్టి ఆయా తోడు పంటలను నిర్ణయించుకోవచ్చు.

ఎక్కువ తక్కువ లేకుండా నీరు సమంగా పెట్టిన చేలలో వరిపంట రాలుబడి బాగావుంటుంది. అందుకోసము చేలను చక్కగా చదునుచేయడం అవసరం. సోవియట్ దేశంలో ఈ పనిని యంత్రాలే చేస్తాయి.

నీటిన్నిటికట్టి తేలేది పనంటే, మధ్యమధ్య మరోకరకం పంటను పండించుతూ వుండటం మూలముగా వరిధాన్యం రాలుబడిని ఎక్కువచేయగల్గుతాం.

ఎక్కువ మునకలకు గురిఅవుతూ వుండే సోవియట్ కూలీ ప్రాంతములో మేము పడుమళ్ళ పద్ధతిని అమలు జరుపుతున్నాము. పడుమళ్ళ పద్ధతి అంటే, పొలాన్ని వరుసగా పడు మడులుగా విభజిస్తారు. మొదటి రెండు మళ్లలోనూ అన్ని బురువుల లోనూ పెరిగే గడ్డి పెంచబడుతుంది, తరువాతిరెండు మడులలోనూ వరి సాగు చేయబడుతుంది, అయిదవమడిని సాగుచేయకుండా వదలి వేస్తారు. మళ్ళీ అయ. పడవ మడులలో వరిసాగు చేయబడుతుంది. ఈవిధంగా క్రింద అభూమిలో 57శాతంలో వరి పండించబడుతోందన్న మాట అవిధముగా సాయైన పంటలు మార్చిదిమగుతూవుంటే, తక్కువఖర్చుతోనూ తక్కువ శ్రమతోనూ ఎక్కువ పంటలు పండించవచ్చును.

(సోవోస్తీ వార్తాసంస్థ)

నేటినుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30 కు

ప్రత్యేక ఆట:

మర్మయోగి

నా: ఎన్. టి. రామారావు, కాంతారావు కృష్ణకుమారి, బాలకృష్ణ.

కమల్-హైదరాబాద్

నేడే చూడండి

పేలాటియుద్ధము

అమర్ టాకీస్

చిలకలగూడా

ఆటలు: 2-15, 6 00, 9-30

-ఉషా రిలీజ్

11వ సంయుక్త వారం



రాజ్యం వారి

శకుంతల

నిర్మాత: శ్రీ వీరరాఘవ రాజ్యం

దర్శకత్వం: కె. రామేశ్వరరావు, M.A.

సంగీతం: ఘంటసాల

నా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గిరిజాపతి, శారద ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 1-45, 5-30, 9-15

రాజరాజేశ్వరి రమేశ్

వరంగల్ నిజామాబాద్

4 వ సంయుక్త వారం

వినస్ పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

నా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, లలితాపవార్, దేవిడ్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం:

టి. ప్రకాశరావు

సంగీతం:

శంకర్ - జైకిషన్

జమ్‌ఖిడ్ మహల్

(వర్ కండిషన్డు). హైదరాబాద్

మినర్వా

సికింద్రాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటలవేళలలో అడ్వాన్సుగా మీసీట్లు రిజర్వుచేసుకోండి

మరియు అశోక్ శ్రీజయ

నిజామాబాద్ హన్మకొండ

తరువరిమార్పు:

రీగల్ - లాతూర్

అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

నేటి నుండి

ఒ. ఎస్. ఎస్. 117

మిషన్ ఫర్ ఎ కిల్లర్

(వయోజనులకు మాత్రమే)

(ఈస్టుమన్‌కలర్ ఫాక్స్‌స్కోప్)

నా: మైఖేల్ రెమాన్‌గెట్, ఫ్రెడిక్ స్టాఫ్డు.

దర్శకత్వం: ఆండ్రే హానీలెలె

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

-విజయ రిలీజ్

5వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సంగీతం:

సి. పుల్లయ్య ఘంటసాల

నా: ఎన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, యస్. వి. రంగారావు, లక్ష్మి, ఛాయాదేవి, ముక్కామల, పద్మనాభం.

సాగర్ అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

4 వారము వరకు కాంప్లిమేంటరీలు రద్దు.

మరియు లక్ష్మీటాకీస్-వరంగల్

పూర్ణా పిక్చర్స్ రిలీజ్

15 వ సంయుక్త వారం

కల్పనాలోక్స్:

కాజల్

(ఈస్టుమన్‌కలర్)

నా: మీనాకుమారి, రాజ్‌కుమార్, రాజేంద్రకుమార్, హెలన్, మహమూద్

దర్శకత్వం: రామ్‌కుమార్ హెగ్డే

సంగీతం: [illegible]

లిబర్టీ ప్రకాష్

హైదరాబాద్ హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

సప్తగిరి-సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

మరియు రీగల్ రీగల్

కరీంనగర్ జగిత్యాల

భువనగిరి పిక్చర్స్ రిలీజ్

మహబూబ్‌నగర్ వార్తలు

(మా విలేకరి)

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17

పంకలమర్రి గ్రామంలో యున్న ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము శ్రీ లక్ష్మి నరసింహారెడ్డి (గడ్డపల్ల సమితిఅధ్యక్షులు) అధ్యక్షతనజరిగినది. ఈ వార్షికోత్సవ సమావేశములో శ్రీయుతులు టి కిషన్‌సింగ్, పెంకటేశ్వర్లు, మల్కాపురావు వనోహరస్వామి ఉపన్యసించారు. అధ్యక్షులు నేటి విద్యావిధానం గూర్చి మాట్లాడిన తరువాత విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

తకావి వసూళ్ళు

పవర్తి శాలూకాఅంతట రెవిన్యూ అధికారులు తకావి నిర్బంధంగా వసూలు చేయుచున్నట్లు అతిసన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. పేద రైతులు తకావిడబ్బు కట్టలేక బాధ పడుతున్నారు.

కుటుంబ నియంత్రణకై ఆపరేషన్‌లు

జానంపేట గ్రామ చుట్టుపట్ల గ్రామాల పురుషులు డెబ్బైరెండు గురు కుటుంబ నియంత్రణ ఆపేషను చేయించుకున్నారు.

డాక్టర్ లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము

జానంపేట గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో డాక్టరు లేనందువల్ల స్థానికప్రజలే కాకుండ, చుట్టుపట్లగ్రామాల ప్రజలు ఎన్నో యిబ్బందులకు గురియై నష్టపడుచున్నారు.

భారత నౌకాదళంలో రిక్రూటుమెంటు

ఆర్టిఫిషర్ అప్రెంటిస్‌లుగా

హైద్రాబాదు, ఏప్రిల్ 17

భారత నౌకాదళంలోని ఇంజన్ రూం, మిష్యయార్డు, ఎలక్ట్రికల్, నావెల్ ఏవియేషన్ విభాగాలలో ఏర్పడిన ఖాళీలలో నియామకానికి ఆర్టిఫిషర్ అప్రెంటిస్‌లు కోరబడుతున్నాయి. సెలక్టు అయిన అభ్యర్థులు భారతనౌకాదళం పోర్ ఎస్టాబ్లిష్‌మెంటులో 4 సంవత్సరాల శిక్షణ పొందాల్సి ఉంటుంది. ఐ.ఎస్.ఎస్. శిక్షణలో 12 నెలల బేసిక్ శిక్షణ పొందిన తర్వాత వివిధ విభాగాలకు ఆర్టిఫిషరు అప్రెంటిసెస్‌లను కేటాయించడం జరుగుతుంది.

మొత్తం భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో 1966 ఏప్రిల్ 26 నుండి మే 28 వరకు ఇంగ్లీషు, గణితం, జనరల్ సైన్సులలో పోటీ పరీక్షలు జరుగుతాయి. వయఃపరిమితి అభ్యర్థులు 1949 ఫిబ్రవరి 14వ తేదీ 1951 ఆగస్టు 13వతేదీల మధ్యలో జన్మించినవారై ఉండాలి.

దేహదార్ఢ్యం: దిగువ తెల్పిన విధంగా ఉండాలి.

ఎత్తు: 152 సిఎం. ఛాతీకొలత 74 సిఎం.బరువు 43 కేజి. కళ్ళజోడు సహాయంలేకుండా మామూలు దృష్టి ఉండడం అవసరం. ప్రవం

నేటి రాత్రి నేటి రాత్రి

విక్రమ్ ప్రొడక్షన్స్:

(రాష్ట్రపతి అవార్డు పొందిన చిత్రం)

అమరశిల్పి జక్కన్న

(ఈస్ట్‌మన్ కలర్)

డా॥ ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, శేలంగి, గిరిజ, నాగయ్య,

నిర్మాత, దర్శకుడు: బి. ఎస్. రంగా

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

ఐసంత్ - హైద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

12వ సంయుక్త వారం



దీపక్ హైద్రాబాద్ * జయంతి నిజాంబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-45, 9-30

మరియు శ్రీ నివాస్ - వరంగల్

ఏప్రిల్ 22 శుక్రవారం ఉ॥ 11-30 ఆటతో గొప్ప ప్రారంభం

ఎ. వి. యమ్. ప్రొడక్షన్స్ వారి:

* లాడ్లా *

దర్శకత్వం: కృష్ణన్ పంజూ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సాహిత్యము, పాటలు: రాజేంద్రకిషన్

తా॥ బలరాజ్ సహాని, శిరూప్ రాయ్, కుముద్ చుగాని వగైరా.

రాయల్, ఆషా హైద్రాబాద్, నటరాజ్ నిజాంబాద్

ఏప్రిల్ 22, 23, 24 శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30

AVM PRODUCTIONS

మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ విడుదల

Edited printed and published by M. Narothama Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.)

భూజయంతి

శ్రీ సి. వి. చారి

కార్యదర్శి ఆం.ప్ర. సర్వోదయ మండలి

ఈ 18వ తేదీ భూజయంత్యుత్సవ దినము మానవ సంబంధాలలో ఒక మూతన శకానికి అంకురార్పణ జరిగిన రోజు.

మనరాష్ట్రం భూదానోద్యమానికి పుట్టినిల్లు ఈగడ్డమీదనే ఈ పవిత్రోద్యమము ఇదయించి ప్రపంచదృష్టి నాకర్షించడము మనకు గర్వకారణం.

చంలోని ఏ ప్రాంతంలోనైనా సేవ చేయడానికి వీలుగా అన్ని విషయాలలోను అభ్యర్థులు తగినవారై ఉండాలి

విద్యార్హతలు: సైన్సు, గణితం, నిర్బంధ సబ్జెక్టులుగా మెట్రిక్యులేషన్ అంతకు ఎక్కువ పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలి. మెట్రిక్యులేషన్ పరీక్షలో సైన్సు సబ్జెక్టుతీసుకొనని అభ్యర్థులు వారికి మెట్రిక్యులేషన్ స్థాయిలో, సైన్సులో పరిజ్ఞానంఉన్న ఎడల వారినికూడ పరిశీలించడం జరుగుతుంది. మెట్రిక్ లేక దానికి సమానమైన పరీక్షలలో పాల్గొని, ఫలితాలు ప్రకటించబడని అభ్యర్థులు కూడ యీ పోటీ పరీక్షలలో పాల్గొనవచ్చు.

తల్లిదండ్రుల అనుమతి:

పోటీపరీక్షలలో పాల్గొనడానికి ముందు అభ్యర్థి తల్లిదండ్రుల వ్రాత మూలక అనుమతి పొందడం అవసరం.

సెలక్షను: పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు, ఫయినల్ సెలక్షన్ నిమిత్తం పర్సనల్ టెస్టు, వైద్యపరీక్ష, ఇంటర్వ్యూలకై బొంబాయిలోని ఐ. ఎన్. ఎస్. "శివాజీలో నావాలా"కమాండింగు ఆఫీసరుముందు హాజరుకావాలి.

వేతనాలు:- శిక్షణ కాలములో ఎప్రెంటిసన్‌లకు దిగువ విధంగా వేతనాలు ఇస్తారు.

మొదటి సంవత్సరం,- రూ. 97, 50, రెండవ సంవత్సరం రూ. 102, 50.

మూడవ సంవత్సరం:- రూ. 107, 50. నాల్గవ సంవత్సరము రూ- 412, 50.

దీనికితోడు ఆర్టిఫీషరు ఎప్రెంటిసన్‌లకు భోజనం, వసతి, వస్త్రం. వైద్య సౌకర్యాలు ఉచితంగా గల్పించ బడుతాయి.

శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన, వారికి నిర్ణీత జెస్టులు. సర్టిఫికెట్లు, ఉత్తీర్ణత, సర్వీసు కాలం ప్రాతిపదికగా నెలసరి వేతనాలు రూ- 143, 50ల నుండి రూ. 364. 50ల మధ్య వుంటాయి.

పోరు శిక్షణ తరువాత భారత నౌకాదళంలో 10 వంవత్సరాలు. అవసరమయితే ఇండియను ఫ్లీట్ సర్వీసులో పది సంవత్సరాలు పని చేస్తామని ఎప్రెంటిస్‌లు బాండ్లు వ్రాసివ్వాలి. బదిలీలు, రిజర్వులలో రిటెన్షన్‌ల గరిష్ట వయఃపరిమితి 42 మరియు 47 సంవత్సరాలు వుంటుంది.

సికింద్రాబాదులోని రిక్రూటింగు ఆఫీసులో 1966 ఏప్రిల్ 26 నుండి మే 28 వరకు పరీక్షలు జరుగుతాయి. ఆఫీసు పనిచేయు రోజులలో ఉ. 7-30 గంటల నుండి మ. 1 30 గంటల మధ్య వివరాలు తెలుసుకోవచ్చు.

భూదానోద్యమ తలపనితలంపుగా 1951. ఏప్రిల్ 18వ తేదీన పోచంపల్లిలో బాలగర్భంనుండి జైటపడింది. ఈకాన్పు నొప్పులే బాలోలు ఆ కాలములో కమ్యూనిస్టుల హింసాచర్యలతో తెలంగాణా భారతదేశములో పెద్దప్రమాదమై బాధిస్తున్న రోజులవి, ఈ బాధను ఉపశమింపచేయగల వెలుగు కొరకు దేశం వెయికళ్ళతో ఎదురు తెన్నులు చూస్తున్నది.

అఖిలభారత సర్వోదయ కార్యకర్తల మూడవ సమ్మేళనం 1951 ఏప్రిల్ 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు శివరాంపల్లి (హైద్రాబాదు)లో జరిగింది పూజ్యవినోబాజీ ఈసమావేశానికి విచ్చేశారు తుదిక సముదాయంలాగా భయానకంగావున్న తెలంగాణాలో 2 నెలలపాటు పదయాత్ర చేయాలనే సంకల్పము ఉదయించినట్లు ఆయన తుదిరాటి సమావేశంలో చెప్పడంరు. కూర్గిరత్యంతో కఠినశిలగా మారిన తెలంగాణా చరిత్ర ఆయన పవిత్ర పాదస్పర్శతో శాపవిముక్తమై పునర్జన్మ పొందుతుందేమోననే ఆశాభావము ఆ ప్రకటన విన్నవారందరి మనస్సులలో లీలగా మెదిలింది.

13వ తేదీన శాంతి పదయాత్రి ప్రారంభమైంది. శాంతివిడారుమొదటి దినం హయాతనగర్, రెండవ దినం జాటసింగవరం పునీతం చేసింది. ప్రార్థన సమావేశాలలో శాంతిప్రవచనంచేస్తూ ప్రజలలో నిద్రాణమైవున్న దైవిక శక్తులను వినోబాజీ తట్టిలేపుతున్నారు. 9వ రోజు నల్లగొండజిల్లాలోని పోచంపల్లి గ్రామానికి బయలుదేరారు. కొండలు, గుట్టలు, నడుమ నడిచిపోవలసివచ్చింది. నల్గొండజిల్లా పరిస్థితిని ఆ జాట యే సూచిస్తున్నదా అనిపించింది ఈ గుట్టలలో కమ్యూనిస్టులు సాయుధులై దాగివున్నట్లు విదితి అంతకుపూర్వం 2 సంవత్సరాలుగా ఈ జాట పోట సామాన్యప్రజలు నడవడం మానివేశారు. పోలీసుదళాలుమాత్రం ఈదళం వెంట నడుస్తూవుంటాయి.

18వతేదీన 9 గంటలకు, వినోబాజీ పరివార సమేతంగా పోచంపల్లి గ్రామం చేరారు. దర్శనార్థులై వచ్చిన ప్రజలతో విశ్వాసాటి మాట్లాడుకూవుండగా అ గ్రామ హరిజనులు కొందరు తమకు భూములు లేవని, భూములిప్పించవలసిందని కోరారు. వినోబాజీ ఈమాటలువిని గంభీరవదనంతో ఆలోచనా నిమగ్నులైనారు. ప్రక్కనున్న అగ్రామ భూస్వామి శ్రీ పెద్దిరి రాము చందారెడ్డి ఈపరిస్థితి గమనించారు. నూరెకరాలభూమి తనతండ్రిఈప్సితం నెరవేర్చే సంకల్పంతో తాను దానమిస్తానని ఆయన వెల్లడించారు వినోబాజీ వదనం ప్రఫుల్లమై శాంతులీనింది. ప్రపంచంపుట్టినప్పటి నుండి పరిస్కారాన్ని ధిక్కరిస్తున్న భూసమస్యకు ఒక ఉదాత్తపరిష్కార సూత్రం ఇక్కడ ప్రత్యక్షమైంది. గాంధీజీ నిర్వచించిన ధర్మకర్తృత్వ సిద్ధాంతానికి ఇక్కడ సఫలత చేకూరింది.

నాటి సాయంత్రం పార్థనానంతర ప్రబోధంలో "దానంచ్యారా భూమిని నేకరించి భూములు లేనివారికి భూములు సమకూర్చు మార్గము భగవంతుడు చూపించుతాడు" అని వినోబాజీ ప్రవచించాడు.

భూదానమనే మహత్తర భావం, ప్రపంచమానవ సంబంధాలను తీర్చిదిద్దగల ఒకమూతనోత్తేజం అవాడు ప్రభవించింది ఈపథంగా ఏప్రిల్ 18వతేదీ ప్రపంచచరిత్రలో ప్రాముఖ్యం వహించింది.

భూదానభావం క్రమక్రమంగా ఒక ఆశయంగా, ఒకతత్వంగా ఉక్క ఉద్యమంగా రూపొంద నారంభించింది.

భూదానంలో గ్రహీతకు యాచకప్రవృత్తి లేదు. దాతకు ధర్మాహంకారములేదు. గ్రహీత లేమివలన అర్హుడవుతున్నాడు. దాతకు దానమనేది విద్యుక్తధర్మ మవుతున్నది.

భూమిని సేకరించి పంచడమేకాదు. శాసనరహిత శోషణవిహీన నూతన సమాజ నిర్మాణమే భూదానోద్యమ లక్ష్యం. భూదానతత్వం కమేపీశాఖోపశాఖలుగా వర్ధిల్లింది. ఉత్తరప్రదేశ్‌లోని మంగరోట్ గ్రామం తొలిగ్రామదానముగా లభించడముతో భూదానోద్యమం గ్రామదానోద్యమముగా కూడా పరిణమించింది. శ్రమదానం, సంపత్తిదానం, జీవదానం మొదలైన వివిధ శాఖలుగా ఉద్యమం విస్తరించింది.

భూదానోద్యమానికి అన్యస్థానమైన మనరాష్ట్రంలో ఇప్పటికి 16,629మంది దాతలు 242952 ఎకరములు దానం చేశారు. ఇందులో 1,08 808ఎకరాలు 22718 కుటుంబాలకు పంచడం జరిగింది. సాగుకు పనికిరాని భూమి తగాదాలలోవున్న భూమి 86,885 ఎకరాలు ఇంకాపంపకం కావలసిన భూమి 52253 ఎకరాలు.

మనరాష్ట్రంలో 1008 గ్రామాలు దానముగా లభించాయి. ఇందులో ఎక్కువగా గ్రామదానాలు కడప జిల్లాలో లభించాయి ద్వితీయస్థానము మహబూబ్‌నగర్ జిల్లా సాధించింది. కడపజిల్లాలో 882 గ్రామాలు మహబూబ్‌నగర్ జిల్లాలో 50 గ్రామాలు దానముగా లభించాయి, కర్నూలులో 26 గ్రామాలు వరంగల్లు శిక్షణశిబిరం జిల్లాలోనే 24 గ్రామాలు దానముగా లభించాయి.

గ్రామదాన సంఖ్యలో నేకాకి గ్రామదాన గ్రామాభ్యుదయ కార్యక్రమములో కూడా కడప అగ్రస్థానము వహించింది. కడపజిల్లాలో ఇప్పటికి దాదాపు వంద గ్రామదాన మహాశాఖవృద్ధి సంఘాలు నిర్మాణమయి శ్రీ వీరభద్రయ్యం వాయకత్వానవిజయవంతగా నడుస్తున్నాయి.

బ్రిటన్‌లోని ధర్మసంస్థవారు ఈపై గ్రామాభివృద్ధికి ఆర్థిక సహాయం చేశారు.

ఈ సంఘాలు అగ్రామాల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరాయముగా కృషిచేస్తున్నాయి.

శ్రీ ప్రభాకర్జీ అధ్యక్షతన యిటీవలనే రాష్ట్రప్రభుత్వం భూదాన బోర్డును నిర్మాణము చేసింది. శ్రీ ఉమ్మెత్తల శేషరావు దీనికి ఉపాధ్యక్షులు. యింకా పంపకం కావలసిన భూమి పంపకంచేయడం భూదానముగా లభించిన పెద్ద పెద్ద భూఖండాలలో సహకార వ్యవసాయ క్షేత్రాలు భూదాన అభివృద్ధి సహకార సంఘాల నిర్మాణం. గ్రామదాన భూదాన క్షేత్రాల సర్వతోముఖాభివృద్ధి భూదానబోర్డు కార్యక్రమంగా వుండును.

నాల్గవ ప్రణాళికలో విద్యకు రూ. 1260 కోట్లు

కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ రిపోర్టులో వివరణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 17

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో విద్యకు 1,260 కోట్ల రూపాయలు కేటాయించారు.

దానిలో రూ. 893.50 కోట్లు ప్రాథమిక విద్యకూ, రూ. 279.17 కోట్లు సెకెండరీ విద్యకూ, రూ 132 45 కోట్లుయూనివర్సిటీ విద్యకూ ఖర్చు చేస్తారు.

విద్యార్థి ఉపకార వేతనాలకు రు. 55కోట్లు సాంఘిక విద్యకు రు 71 కోట్లు, సాంకేతిక విద్యకు రు 250 కోట్లు, వైజ్ఞానిక, తదితర కార్యక్రమాలకు రు. 71 కోట్లు ఖర్చు చేస్తారు.

చైనాతో దౌత్య సంబంధాలను కొనసాగిస్తాం

ఇండోనీషియా విదేశాంగ మంత్రి ప్రకటన

జకార్తా, ఏప్రిల్ 17

చైనారాయభార కార్యాలయం మీద మొన్న దాడిచేసిన ప్రదర్శకులను దండించి ప్రసంగిస్తూ ఇండోనీషియా విదేశాంగమంత్రిఉడంమాలిక్ చైనాతో దౌత్యసంబంధాలను తెంచుకొనవలసిన అవసరం లేదని అన్నట్లు ప్రతికల వార్తలవల్ల తెలియవస్తున్నది.

చైనారాయభార కార్యాలయం మీద దాడిజరిగిన విదన చూచుటకు వెళ్ళిన డా॥ మాలిక్ యెడల చైనా ఉద్యోగులు అమర్యాద కరంగా ప్రవర్తించినట్లు కూడా ప్రతికలు వార్తలను ప్రకటించాయి.

మంత్రాలతో వాన కురిపిస్తే మంత్రి పదవి!

శ్రీ కామరాజ్ ఆహ్వానం

బెంగుళూర్, ఏప్రిల్ 17

మంత్రాల ప్రభావంతో దేశములో వానలు కురిపించగలిగితే, వారికి కాను మంత్రిపదవిని ఇవ్వించగలనని నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ ప్రకటించారు.

ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తు దేశంలో వలుదోట్ల వర్షాభావంవల్ల కాటక పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ పరిస్థితులకు ప్రభుత్వం ఎలా బాధ్యత వహించగలదో తనకు అర్థంకావడము లేదనిఆశ్చర్యంవ్యక్తంచేస్తూ ఎవరైనా మంత్రాలవల్ల వర్షాన్ని కురిపించగలరాని అని అవహేళ్ళించారు. ఎవరైనా మంత్రప్రభావంతో వానకురిపిస్తే మంత్రిపదవిని కట్టపెట్టగలనని శ్రీ కామరాజ్ వాగ్దానంచేశారు.

మావో మరణానంతరమే అమెరికా-చైనా సఖ్యత సాధ్యం: రస్క్

వాషింగ్టన్, ఏప్రిల్ 17

ప్రస్తుత నాయకత్వం అతిసన్నంత పరకూ చైనా-అమెరికా సంబంధాలు బాగుపడవని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్కు అన్నారు.

విప్లవనాయకులైనమావో టీటుంగ్ లాంటి వారు మరణించినతర్వాత, యువతరం వారు నాయకత్వానికి వస్తే అప్పుడేమయినా రెండు దేశాల మధ్య ఉన్న శత్రుత్వం తగ్గుతుందేమోనని రస్కు అన్నాడు.

....

కళ్వా సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు

ఫోన్ నెంబరు 42262

హైద్రాబాదు, ఏప్రిల్ 16

మిరపకాయలు	335	340
ఉల్లిగడ్డ	12	21
చింతపండు	120	170
నువ్వులు	190	205
కుసుమలు	105	.08
ఆముదాలు	1.8	128
వేరుశనగపప్పు	136	152
పసియాలు	245	265
ఉల్లిపాయలు	105	160
పసుపుగోల	120	.25
పసుపుకాడి	105	115
ఉలవలు	65	67
తెల్లము	42	50
తయిదలు	67	68
కందులు తెం	86	90
కందులు ఎం	76	84
పెసళ్ళు	95	98
మినుములు	85	9
శనగలు	1.4	1.6
పత్తిగింజలు	72	75
మినుప పప్పు	1.2	168
పెసర పప్పు	125	128
కందిపప్పు పెం	112	115
కందిపప్పు చిం	100	105

'వార్తలనుతెచ్చే రైళ్ళు'

ప్రాతఃకాల భోజనమప్పుడు చదివేందుకు బ్రిటన్‌లో దాదాపు అందరికి పత్రికలు అందుతవి. వీటిలో చాలాపత్రికలు బ్రిటన్‌లో అచ్చవుతవి- ఉత్తర ఇంగ్లండు, మాంచెస్టర్‌లోనూ, స్కాట్లాండ్, గ్లాస్గోలోనూ కూడ కొన్ని పత్రికలు అచ్చవుతవి.

ఉదయం వెలువడే పత్రికలను రాత్రి అచ్చుచేస్తారు- వీలయినన్ని జాజావార్తలతో. దేశమంతటికి ప్రాతఃకాలానికల్లా అందించ వలసిన పత్రికలను చాలా జాగ్రత్తగా తయారుచేయవలసి వుంటుంది.

పత్రికా కార్యాలయాలలో రాత్రి యంత్రాలు వేగంగా లక్షలాది పత్రికలను అచ్చువేస్తవి రాత్రి పూటనే రైళ్ళల్లో దూర ప్రదేశాలకు చేరవేస్తారు- అచ్చువేసేపని ఆలా చాలా త్వరగా జరుగుతుంది- అచ్చు వేయవలసిన పుటలలో బొమ్మలను లోహం పోతపోసిన తరువాత కొద్ది నిమిషాలలోనే పుటలు అచ్చుకావడం, బంగీలు కట్టడం, రైలుస్టేషన్‌కు వాటిని తీసుకు వెళ్ళే వాహనాలలో బంగీలను వేయడం పూర్తవుతుంది.

వార్తా పత్రికల రైళ్ళు

కొన్నిరైళ్ళు వార్తా పత్రికలను మాత్రమే చేరవేస్తవి, ఇట్టి ప్రత్యేక రైళ్ళలో ఒకటి లండన్ పాడింగ్టన్, స్టేషన్ నుంచి అర్ధరాత్రి తరువాత బయలుదేరి బాదాపు 800 మైళ్ళలోని కారన్‌వాల్‌లోని పెంజాన్స్‌కు వెళుతుంది. యితర రైళ్ళు లండన్ నుంచి స్కాట్లాండుకు రాత్రి వెళ్తవి

దూర ప్రదేశాలకు వెళ్ళవలసినట్టి సంచికలను మొదట అచ్చు వేస్తారు. ఉదాహరణకు ఉత్తర వేల్స్‌లోని బెల్ ఫాస్టుకు వెళ్ళవలసిన పత్రికలు రాక్‌పైర్‌లోని హెచామ్‌కెవుతుంచి అర్ధరాత్రి బయలుదేరి నౌకలో ఎక్కించడానికి వీలుగా తయారు కావాలి- అంటేఇంతకు కొన్నిగంటలు ముందుగా మాంచెస్టర్‌లో వాటిని రైళ్లలో ఎక్కించాలి- ముదరా కేంద్రాలకు చేరువలోఉండే ప్రదేశాలకు వెళ్ళవలసిన ప్రతులకు అంత తొందర ఉండదు

బ్రిటన్‌లో సాలుకు 5 00 000 టన్నుల దినపత్రికలను రైళ్ళు చేరవేస్తున్నవి- పత్రికా కార్యాలయాల వద్ద దినపత్రికల బంగీలకు ప్రత్యేక టిట్లను అంటిస్తారు. ఏయే రైళ్ళలో వీటిని యెక్కించవలసినది. ఏయే బాహనాలలో వీటి చేరవేయవలసినది, ఏయే స్టేషన్‌లలో వీటిని దింపవలసినది ఈచిట్లు తెలియజేస్తవి- నేరుగా రైలులోనే దినపత్రికల బంగీలను దించడానికి వీలుగా సాధ్యమయిన పట్టణాలలో వాన్లను వేసుగా ప్లాటుఫారముల మీదకే పంపిస్తారు-

ఆయా స్టేషన్లను వచ్చినప్పుడు బంగీలను దించుతారు- ప్రతికల పేరిట్లకు వాటిని లోడ్ రవాణా నిర్వాహకులు చేరవేస్తారు. ఆ తరువాత వాటిని పాఠకుల ఇండ్లకు చేరవేసేపని సాధారణముగా బాలబాలికలు చేస్తారు. వారిని పత్రికల యజమానులు నియమిస్తారు.

ఇతర ఏర్పాట్లు

ప్రతికల దుకాణాలకు వెళ్ళవలసిన రకరకాల ప్రతికలన్నింటిని ఆ యా దుకాణాలకు ఒకే బంగీలో చేరవేయడానికి వీలుగా ప్రయాణములోనే ప్రతికలను చేర్చిపెట్టడానికి వీలైన ప్రత్యేక బోగీలు కొన్నిరైళ్ళలో ఉంటవి. ఇట్టి ఏర్పాటువల్ల ప్రతికల చేరేచోట కాలయాపన తగ్గుతుంది కొన్ని రైళ్ళని ఉద్యోగులు రోజూ 1,00.000 ప్రతులను అని పోవలసిన పట్టణాలకని చేరేబంగీలుగా కట్టడము జరుగుతుంది.

నేటి రాత్రి నేటి రాత్రి

రత్నశ్రీ ఫిలింస్ వారి:

ప్రేమించి పెళ్ళి చేసుకో

దర్శకత్వం: శ్రీ. శంకర్ సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

తా॥ దేవిక, శివాజీగణేశన్, నాగయ్య వగైరా.

కమల్ హైద్రాబాద్ అలంకార్ నిజాంబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

—ఉషా రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

మూవీస్థాన్ వారి:

ప్రీత్ న జానే రీత్

నిర్మాత: హెచ్. కె. రవి దర్శకత్వం: యస్. బెనర్జీ సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా॥ షమ్మీకపూర్, బి. సరోజాదేవి, విద్దూ, జానీవాకర్, నజీర్ హుసేన్, ధుమల్, ప్రవీణ్ చౌదరి, మిమామంతాజ్ వగైరా.

అశోక్, ఆషా హైదరాబాద్ ప్యారడైజ్ నిజాంబాద్

రోజు 3 ఆటలు 3-00, 6-15, 9-30

—చిత్రలోక్ రిలీజ్

పెనుగంచిప్రోలులో మంచినీటిట్యాంకుకు శంకుస్థాపన

విజయవాడ, ఏప్రిల్ 17

కృష్ణాజిల్లాలోని నందిగామ పంచాయత్ సమితిలో పెనుగంచిప్రోలు పంచాయత్ గ్రామములో మంచినీటి సరఫరాకోసం ప్రత్యేక ట్యాంకునిర్మాణానికి పంచాయత్‌రాజ్ మంత్రి డా॥ ఎం. లక్ష్మీనరసయ్య శంకుస్థాపన చేశారు.

ఈ గ్రామంలోని మంచి నీటి ట్యాంకును రూ॥ 2.1 లక్షల వ్యయముతో నిర్మించనున్నారు. 16 వేల గ్యాలన్‌ల నీరు వుండే ఈ ట్యాంకు వల్ల 9,600 మంది గ్రామీణ ప్రజలు ప్రయోజనం పొందగలరు.

శ్రీ బోస్ మృతి పట్ల రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

స్వాతంత్ర్య చిత్రకారుడు శ్రీ నందలాల్ బోస్ మరణంపట్ల రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ప్రతిభావంతుడైన చిత్రకారుడు, చిత్రకారులకేతధ్యాపకుడైన శ్రీ బోస్ మృతి తనకు బాధ కలిగించిందని అన్నారు.

విశ్వభారతి విశ్వవిద్యాలయము ఉపాధ్యక్షులకు ఈసంతాపన దేశాన్ని పంపిస్తూ శ్రీ బోస్ కుటుంబానికి తమ విచారాన్ని తెలియజేయవలసిందని రాష్ట్రపతి కోరారు.

ఎల్లారెడ్డి తాలూకాలో గీత పారిశ్రామిక సహకార సంఘానికై విజ్ఞప్తి

నిజామాబాద్, ఏప్రిల్ 17

ఎల్లారెడ్డితాలూకా, భాన్సువాడా తాలూకాలలో వచ్చే సంవత్సరం గీత పారిశ్రామిక సంఘాలను స్థాపించాలని కోరుతూ ఇటీవల నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ యస్. లక్ష్మాగౌడ్ ఎక్సైజుమంత్రి శ్రీయం. ఆర్. అప్పారావుకు విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు మంత్రిగారు అన్నివిషయాలు విన్నతర్వాత తగు చర్యలుతీసుకోడానికి హామీఇచ్చారు.

ఎక్కువగా గ్రామదానాలు కడప జిల్లాలో లభించాయి ద్వితీయస్థానము మహబూబ్‌నగర్ జిల్లా సాధించింది. కడపజిల్లాలో 882 గ్రామాలు మహబూబ్‌నగర్ జిల్లాలో 50 గ్రామాలు దానముగా లభించాయి, కర్నూలులో 26 గ్రామాలు వరంగల్లు శిక్షణశిబిరం జిల్లాలోనే 24 గ్రామాలు దానముగా లభించాయి.

గ్రామదాన సంఖ్యలో నేకాకి గ్రామదాన గ్రామాభ్యుదయ కార్యక్రమములో కూడా కడప అగ్రస్థానము వహించింది. కడపజిల్లాలో ఇప్పటికి దాదాపు వంద గ్రామదాన మహాశాఖవృద్ధి సంఘాలు నిర్మాణమయి శ్రీ వీరభద్రయ్యం వాయకత్వానవిజయవంతగా నడుస్తున్నాయి.

బ్రిటన్‌లోని ధర్మసంస్థవారు ఈపై గ్రామాభివృద్ధికి ఆర్థిక సహాయం చేశారు.

ఈ సంఘాలు అగ్రామాల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరాయముగా కృషిచేస్తున్నాయి.

శ్రీ ప్రభాకర్జీ అధ్యక్షతన యిటీవలనే రాష్ట్రప్రభుత్వం భూదాన బోర్డును నిర్మాణము చేసింది. శ్రీ ఉమ్మెత్తల శేషరావు దీనికి ఉపాధ్యక్షులు. యింకా పంపకం కావలసిన భూమి పంపకంచేయడం భూదానముగా లభించిన పెద్ద పెద్ద భూఖండాలలో సహకార వ్యవసాయ క్షేత్రాలు భూదాన అభివృద్ధి సహకార సంఘాల నిర్మాణం. గ్రామదాన భూదాన క్షేత్రాల సర్వతోముఖాభివృద్ధి భూదానబోర్డు కార్యక్రమంగా వుండును.